

16లో...

# వ్యర్థాల సేకరణ ప్రక్రియపై నివేదికలు అందజేయాలి

-ప్రగతి మైదానంలో పనులను వేగవంతం చేయాలి

-కలెక్టర్ అనుదీప్

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

గురువారం 01, డిసెంబర్ 2022 16 పేజీలు



**ప్రభాతవార్త, ఖమ్మం:** ఆరోగ్య తెలంగాణ కోసం ప్రభుత్వం అడుగులు వేస్తుంటే, అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. నిత్యం విషతుల్యమైన ఆహార పదార్థాలను విక్రయిస్తున్న వాటిని ఆరికట్టాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. నాణ్యమైన ఆహార పదార్థాలను విక్రయిం చేందుకు తనిఖీలు చేయాల్సిన అధికారులు పత్తా లేకుండా పోవడంతో విక్రయదారులు ఇష్టారాజ్యంగా అమ్మకాలు చేపడుతున్నారు. దీంతో ప్రజల ప్రాణాల మీదకు వస్తున్న పట్టించుకునే వారే కరువుయ్యారు.

# కల్తీలు మెరుగు.. తనిఖీలు కరువు

- హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో కల్తీ ఆహారం
- ఇష్టారాజ్యంగా హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల నిర్వహణ
- నిల్వ చేసిన మాంసంతో వంటకాలు
- కంపుకొడుతున్న వంట గదులు
- పట్టించుకోని అధికారులు, రోగాల బారిన పడుతున్న జనం

2 లో..

## విషతుల్యమవుతున్న నిత్యావసర వస్తువులు

ప్రతి వస్తువును కల్తీ చేయడమే కాకుండా, వాటిని మార్కెట్‌లో విక్రయిస్తూ, అక్రమార్కులు సొమ్ము చేసుకుంటూ ప్రజల ప్రాణాలను పనంగా పెడుతున్నారు. ప్రతి గ్రామంలో హోటళ్లు పుట్టగొడుల్లా వెలుస్తున్నప్పటికీ,అందులో తయారు చేసే ఆహార పదార్థాలు నాణ్యమైనవా, కావా అని తనిఖీలు చేయాల్సిన ఫుడ్ సెఫ్టీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం కాదు కదా, తనిఖీ చేసిన దాఖలు కనిపించడం లేదు. అదేవిధంగా గ్రామాల్లో సైతం ఆర్డర్ల పై మటన్,



2 లో..

బయటి వ్యక్తులు పెత్తనం చేయాలని చూస్తున్నారు..

# జాగ్రత్తగా ఉండండి

-పాలేరు శాసనసభ్యుడు కందాళ

-లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**నేలకొండపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త:** మన ప్రాంతంతో సంబంధంలేని బయటి వ్యక్తులు పెత్తనం చేయాలని చూస్తున్నారు, వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని పాలేరు శాసన సభ్యులు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. బుధవారం గువ్వలగూడెం గ్రామం నందు గ్రామస్తుల

# భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



2 లో

# ప్రయివేట్ ఓబీ కంపెనీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

సకాలంలో ఓబీ లక్ష్యాలను సాధించాలి

మణుగూరు ఏరియాలో పర్యటించిన మైనింగ్ అడ్వైజరీ(కార్పోరేట్) డిఎస్ ప్రసాద్



8లో...

# నిర్మాణంలో ఉన్న వంతెన కూలి

ఇద్దరికి తీవ్రగాయాలు



9లో...



# బస్తీ దవాఖానాల ద్వారా ఇంటి చెంతనే వైద్య సేవలు

దవాఖానాను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్

## కల్తీలు మెరుగు..తనిఖీలు కరువు

(మొదటి పేజీ తరువాయి..)

చికెన్ వంటకాలు చేసి విక్రయిస్తున్నారు. వారు కూడా నాణ్యమైన నూనె, పిండితో పాటు వంటకు ఉపయోగపడే వస్తువులు నాణ్యత లేని వాడుతున్నారు. మటన్, చికెన్ అమ్మకం సమయంలో జీవాల ఆరోగ్యవంతంగా ఉన్నాయా లేదా అని పశు సంవర్ధకశాఖ వైద్యులు పరిశీలించిన తర్వాతనే వాటి అమ్మకాలు చేపట్టాలి. కొందరు అవేమి పట్టించుకోకుండా ధనర్జానే ధ్యేయంగా ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం అడుతున్నారు. హోటళ్ళు, మిర్చి బండ్లు, ఫాస్ట్‌ఫుడ్, బేకరి, గప్‌చుప్ బండ్ల వరకు కనీస నాణ్యత ప్రమాణాలను పాటించడం లేదు. రోజంతా వినియోగించిన నూనె చల్లారిన తర్వాత తిరిగి వాడరాదనే నిబంధనలు ఉన్నా పట్టించుకోవడం లేదు. పలు మిర్చి దుకాణాలు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల నిర్వాహకుల తీరుతో ఆరోగ్యం దెబ్బతింటుందనీ స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్వాహకులు నాణ్యత ప్రామాణాలు పాటించకుండానే తినుబండారాల విక్రయాలు జరుపుతున్నారు. మిగిలిన మాంసం, చికెన్ ఇతర తినుపదార్థాలను డీఫ్రిజ్‌లో నిల్వచేస్తూ, మరుసటిరోజు యదేచ్ఛగా అమ్మకాలు సాగిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా రంగులను కలుపుతూ క్యాన్సర్, గుండె జబ్బులు వంటి ప్రాణాంతకమైనా రోగాలకు కారణమవుతున్నారు. కొంత మంది యజమానుల ట్రేడ్, ఫుడ్ సేఫ్టీ లైసెన్స్‌లు లేకుండానే హోటళ్లను నిడిపిస్తున్నారు. మాంసం విక్రయాలు చేసే వారితో బేరం కుదర్చుకుని నిల్వ ఉంచిన మాంసాన్ని తక్కువ ధరకు తీసుకవచ్చి వంటకాలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. హోటళ్లలో శుభ్రత పరిస్థితి అధ్వానంగా తయారైంది. టేబుళ్ల క్లీన్ చేసే సమయంలో ఉదయం నుంచి రాత్రి వరకు ప్లేట్లు, గ్లాసులను రెండు బకెట్లలో ముంచేసి శుభ్రం చేయడంతోనే పని కానిచ్చేస్తున్నారు. పరిశుభ్రత పై అనేక హోటళ్లలో చిన్నపాటి గొడవలు కూడా జరుగుతున్నాయి. ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీలు చేపట్టి ర్యాండమ్‌గా నమూనాలు తీసి, టీపొడి నుంచి పాల వరకు ఇలా ప్రతి ఒక్కదాని పైనా నాణ్యత ప్రమాణాలను పరిశీలించడం, తనిఖీలు చేయడం చేపట్టాలి. ఈ క్రమంలో నెలకు కనీసం 12 నమూనాలను తీసి ఫుడ్ సేఫ్టీ ల్యాబొరేటరికి పంపించాల్సి ఉంటుంది. అక్కడి నుంచి వచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు తీసకోవాల్సి ఉంటుంది. కానీ మండలంలో అలాంటి తనిఖీలు అధికారులు చేసిన దఖాలాలు కనిపించడం లేదు. వినియోగారులను మోసాల భారీ నుంచి రక్షిస్తూ, వారిలో చైతన్యం నింపేందుకు గతంలో ఏర్పాటు చేసిన ఆహార సలహా సంఘాలు ప్రస్తుతం నిర్వీర్యమయ్యాయి. ఈ సంఘాల సభ్యులు కల్తీలు, మోసాలను అరికట్టేందుకు మూడు నెలలకొసారి అధికారులతో సమావేశమై తగిన చర్యలు తీసుకోవాలి. అధికారుల నిఘా కొరవడి, వీటి ఏర్పాటును సైతం పట్టించుకోకపోవడంతో వ్యాపారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు తనిఖీలు చేపట్టి, కల్తీ వ్యాపారాని అద్దుకట్టు వేయాలని స్థానికులు కోరుతున్నారు.

## విద్యార్థులను చితకబాదిన ప్రిన్సిపల్





భీమదేవరపల్లి, ప్రభాతవార్త

ముల్కనూర్ ఆదర్శపాఠశాలలో విద్యార్థులను ప్రిన్సిపల్ చితకబాదారు. ముల్కనూర్ మోడల్ స్కూల్ పదో తరగతికి చెందిన విద్యార్థులను ప్రిన్సిపల్ చితకబాదడంతో కూర్చోలేని పరిస్థితిలో విద్యార్థులుండడంతో ముల్కనూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చి ప్రాథమిక చికిత్స చేయించడం జరిగింది. ప్రిన్సిపల్ బాదుడుకు గాయపడిన విద్యార్థులు హరీష్, చరణ్, రామ్ చరణ్, శ్రావణ్, ఫరూక్ అబ్దుల్లా, నాగచైతన్య, అక్షిత్, సాధిక్, గాయపడిన విద్యార్థులు యూనిఫామ్ షూస్ లేకుండా వస్తే రూ. 20/- ఫైన్‌తో పాటు ప్రిన్సిపల్ ప్రణయ్ కుమార్‌ను వివరణ కోరగా స్కూల్ యూనిఫామ్ షూస్ సరిగా లేనందున విద్యార్థుల మధ్య క్రమశిక్షణ అదుపుతప్పడంతో కొట్టవల్సి వచ్చిందన్నారు. కొందరు విద్యార్థులు యూనిఫాం లేకుండా స్కూల్‌కు వచ్చి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడంతో విద్యార్థులు క్రమశిక్షణ సక్రమంగా ఉండాలని విద్యార్థులను కొట్టడం జరిగిందన్నారు.

## బయటి వ్యక్తులు పెత్తనం చేయాలని చూస్తున్నారు.. జాగ్రత్తగా ఉండండి

(మొదటి పేజీ తరువాయి..)



ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ ఎవ్వరి స్వార్ధం కోసమో మీలో మీరు కొట్లాటలు పెట్టుకోవద్దని ఆయన చెప్పారు. గువ్వలగూడెం గ్రామంలో మీలో మీకు కొట్లాటలు, ఘర్షణలు పెట్టాలని ప్రయత్నిస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన చెప్పారు. గొడవలు పెట్టే రాజకీయం తనకు తెలియదని ఆయన చెప్పారు. ఎటువంటి ప్రలోభాలకు లొంగవద్దని ఆయన అన్నారు. మీకు ఎవ్వరైతే మంచి చేస్తారనుకుంటే ఎన్నికలలో వారికే ఓటు వేయండని ఆయన చెప్పారు. మీ గ్రామాన్ని అభివృద్ధి పర్చే భాధ్యత నాదేనని చెప్పారు. గ్రామానికి యాభై లేదా అరవై ఇళ్ళు ఇప్పిస్తా, కావాలంటే ఇంకో అయిదు ఇళ్ళు నా సొంతంగా ఇస్తానని ఆయన చెప్పారు. సమస్యలు చూసి నేను పారిపోనని, సమస్యలను ఖచ్చితంగా పరిష్కరిస్తానని ఆయన చెప్పారు. గ్రామంలో రోడ్లు, కరెంట్ సమస్యలు పరిష్కరిస్తానని ఆయన చెప్పారు. అందరు మంచిగా ఉండాలని ఆయన అన్నారు. మీ అందరికి నేను అండగా ఉంటానని ఆయన చెప్పారు. ఈ ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా వచ్చిన ప్రజలకు ఆయన భోజనాలు వడ్డించారు. కోలాట బృందంతో కల్సి ఆయన కోలాటం ఆడారు. అనంతరం, నేలకొండపల్లి లోని రైతువేదిక నందు కళ్యాణలక్ష్మీ, షాధీముబారక్ పథకం క్రింద 33 మందికి, సిఎం సహాయ నిధి క్రింద 44 మంది లబ్ధిదారులకు గాను రూ.13,91,000 లక్షలు చెక్కులను ఆయన పంపిణీ చేసారు. ఆతర్వాత, పదవీ విరమణ చేస్తున్న నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం నందు చైన్‌మాన్‌గా పని చేస్తున్న కందుల వీరబాబు సన్మాన వీడ్కోలు సభలో శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి పాల్గొని శాలువా కప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, స్థానిక ఎంపిపి వజ్జా రమ్య, నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, ఎంపిడివో



కే.జమలారెడ్డి, నేలకొండపల్లి సర్పంచ్ రాయపూడి నవీన్, మండల తహసీల్దార్ దార ప్రసాదు, మండల రైతుబంధు సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్‌ల చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, స్థానిక వివిధ దేవాలయాల చైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, కూరాకుల నాగేశ్వరరావు, బాజా నాగేశ్వరరావు, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, స్థానిక ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, నేలకొండపల్లి పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల టిఆర్ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కొండా కనకప్రసాదు, బొలికొండ వెంకటనారాచయణ, కైలాసపు వెంకటేశ్వర్లు, కుండా శ్రీనివాసరావు, కోటి శ్రీనివాసరావు, గార్లపాటి నర్సింహారావు, మోరం మల్లయ్య, అనగాని నర్సింహారావు, పగిడికత్తుల రాంబాబు, ఆదాం, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మేల్యే అరూరి

**హసన్‌పర్తి, నవంబర్ 30 ,ప్రభాతవార్త:**

హసన్‌పర్తి మండలం కేంద్రంలోని గౌడ సంఘం అధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ సహిత జమదగ్ని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో తెరాస పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పాల్గొని ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా గణపతి పూజ హోమం స్థాపనలు అగ్ని, ప్రతిష్ఠ, యంత్రశుద్ధి స్థాపిత దేవతాహవనం, హరతి మంత్ర పుష్పాం, విగ్రల శోభయాత్ర స్థాపిత దేవతా పూజ, జలాధివాసం, హరతి, మంత్రపుష్పం, అవధారములు, తీర్ధ ప్రసాద వితరణ కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌడ కులస్థుల ఆరాధ్య దైవం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ప్రతిష్టలో పాల్గొనడం అదృష్టంగా ఉందని ఆతల్లి అందరిని చల్లగా చూడాలని అన్నారు. ఆలయ నిర్మాణంలో భాగస్వాములు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు వల్లాలయాదగిరి గౌడ్, అధ్యక్షుడు వల్లాల గణేష్ గౌడ్, కార్యదర్శి మడ్డి శ్రీనివాస్ గౌడ్, కోశాధికారి బోనగాని రఘుపతి గౌడ్, దొనికల సారంగపాని గౌడ్, వల్లాల బోనగానిచిన్న సాంబయ్య గౌడ్, బోనగాని చిన్న కుమారస్వామి గౌడ్, ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్, వల్లాల రమీందర్ గౌడ్ స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గౌడ్ సంఘం కులస్థులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**



**ఖమ్మం, నవంబర్ 30 ప్రభాతవార్త:**

సమీకృత జిల్లా కార్యాలయాల భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పనులను తనిఖీ చేశారు. భవన ఆవరణలో అంతర్గత రహదారుల పనులు జరుగుతున్నట్లు ఆయన అన్నారు. ప్లాంటింగ్, మొక్కలు, పచ్చదనం అంతా వెంటనే ఆవరణలోకి తెప్పించాలన్నారు. లైట్లు, ఫ్యాన్ల బిగింపు పూర్తి కావచిందన్నారు. ఏసీ, లిఫ్ట్, ఫౌంటెన్, ఇతర విద్యుత్ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. వారం లోపల విద్యుత్ పనులన్నీ పూర్తి కావాలన్నారు. కిటికీలు, ఫ్రేమ్‌లు, వెంటిలేటర్లు ఇంకనూ రావాల్సి ఉన్న వాటి విషయమై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అంతర్గత రహదారిలో 40 స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఇంకనూ సరఫరా కావాల్సిన సామాగ్రి వెంటనే చేరేలా చర్యలు చేపట్టాలన్నారు. పనులన్నీ డిసెంబర్ 7లోగ పూర్తి కావాలన్నారు. అధికారులు పనుల నిరంతర పర్యవేక్షణ చేసి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా డిఆర్‌వో శిరీష, ఆర్‌అండ్‌బి ఇఇ శ్యామ్ ప్రసాద్, మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, అధికారులు తదితరులు ఉన్నారు.

## ఉద్యమకారులను విమర్శించడం సిగ్గుచేటు

నగర మేయర్ గుండు సుధారాణి

**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును అడ్డుకున్న కుటుంబం నుంచి వచ్చిన వైఎస్ షర్మిలకు తెలంగాణ ఉద్యమకారులను విమర్శించే నైతిక హక్కులేదని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ గుండు సుధారాణి, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీం సుల్తానా మసూద్‌తో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గుండు సుధారాణి మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేక వైఎస్ షర్మిల పాదయాత్రల పేరుతో పర్యటిస్తూ చేసిన విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నామని, అంతేకాకుండా ఉద్యమకారులపై అనుచిత వ్యాఖ్యలు, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడ్డి కిరాయి గుండాలతో పాదయాత్ర పేరిట తెలంగాణలో ప్రజల మధ్య చిచ్చు పెట్టడం సరైనది కాదని హితవు పలికారు.

# పూసపల్లి అటవీ ప్రాంతంలో చిరుత సంచారం





ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు మండలం పూసపల్లి అటవీ ప్రాంతంలో చిరుత సంచరించినట్లుగా అనుమానిస్తున్నారు. ఇల్లెందు ఫారెస్ట్ రేంజి అధికారి ఆధ్వర్యంలో సిబ్బంది బుధవారం అటవీ ప్రాంతానికి వెళ్లి పరిశీలించగా, గాయాలై మృతి చెందిన కుక్క కనిపించింది. సమీపంలో చిరత కాలి ముద్రలను గుర్తించారు. దీనితో చిరుత సంచరించినట్లుగా నిర్థారించారు. కుక్కను చంపి తిన్నదని అటవీశాఖ అధికారులు తెలుపుతున్నారు. ఈ ప్రాంతంలో చిరుత సంచరించినట్లు విషయం తెలియడంతో ఆ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురౌతున్నారు. సమీప అటవీ ప్రాంతానికి ఎవరినీ వెళ్ల వద్దని అటవీశాఖ అధికారులు తెలుపుతున్నారు.

## దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ఆందోళన



కామేపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త:

దివ్యాంగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కామేపల్లి మండల కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం డిసెంబర్ 3న ధర్నా నిర్వహించనున్నట్లు దివ్యాంగుల సంఘం నేతలు సపావట్ కిషన్, పెరుగు సైదులు, బొందల వీరభద్రం తెలిపారు. అట్టి కార్యక్రమం విజయవంతం కోరుతూ రూపొందించిన ప్రచార పోస్టర్లను బుధవారంఆవిష్కరించారు. నిరుద్యోగ, ఉద్యోగ, దివ్యాంగులు భారీ ఎత్తున ధర్నాకు తరలిరావాలని వారు కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఆ రోజును ఆన్ డ్యూటిగా మంజూరు చేయాలని దివ్యాంగులు ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కోరారు. దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు హేమ, దేవ్‌సింగ్, అజ్మీర ఈర్య, ఇతర దివ్యాంగుల నాయకులు పాల్గొన్నారు.

## రైతు సంఘ రాష్ట్ర కమిటిలోకి తాతా

తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 30



నల్లగొండ జిల్లాలో రెండు రోజుల పాటు జరిగిన తెలంగాణ రా ష్ట్ర రైతుసంఘ మహాసభల్లో తల్లాడ మండలంలోని కలకొడిమకు చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నేత తాతా భాస్కర్‌రావు రాష్ట్ర కమిటి సభ్యులుగా ఎన్నికయ్యారు. మండలంలో సిపిఎం పార్టీ బలోపేతంలో గతంలో కృషి చేసిన భాస్కర్‌రావు దివంగత శాసనసభ్యులు బోడెపూడి వెంకటేశ్వరరావు, కట్టా వెంకటనరసయ్యల అనుచరుడిగా ఉద్యమాలకు వేదికగా మిట్టపల్లిలో పేదలకు భూములు దక్కడం కోసం ఉద్యమం చేపట్టగా జైలు జీవితం కూడా గడిపిన తాతా భాస్కర్‌రావు జడ్పిటిసిగా ఎన్నికై జిల్లా పరిషత్‌లో ఆ పార్టీ పక్షాన సమస్యలపై కృషి చేసిన భాస్కర్‌రావును సిపిఎం అనుబంధ సంస్త అయిన రైతుసంఘం రాష్ట్ర కమిటిలోకి తీసుకోవడం పట్ల పలువురు హర్షం వెలిబుచ్చారు.

## ఏవో తారాదేవికి ఘన సన్మానం

కామేపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త:

ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో రైతు నేస్తం పురస్కారాన్ని భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంయ్యనాయుడు చేతుల మీదుగా పొందిన కామేపల్లి మండల వ్యవసాయ అధికారి భూక్యా తారాదేవిని బుధవారం సొసైటీ చైర్మన్ తీర్ధాల చిదంబరరావు, వైస్ చైర్మన్ కాత్రాల రోశయ్య, ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా శాలువా కప్పి ఘనంగా సత్కరించి ఆమె సేవలను కొనియాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం అనంతరం ఆమెను సన్మానించారు. అదే విధంగా రైతులు, రైతు సమన్వయ సమితి సభ్యులు, రైతు ప్రతినిధులు, గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, సొసైటీ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది కూడా సన్మానించారు. పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఏజన్సీ ప్రాంతంలో బాధ్యయుతంగా పనిచేస్తున్న తారాదేవికి అరుదైన గౌరవం లభించడం అభినందనీయమన్నారు. మరీంతగా కృషి చేసి ఉన్నత శిఖరాలను అధిరోహించి స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. ఘనంగా నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో రైతు నేస్తం పురస్కార గ్రహిత చిలుముల రమేష్, ఏఈవోలు పి. వేదిత, బి. మహేష్, రైతులు ముత్తిబోయిన రామ్మూర్తి, తాటిపెళ్లి నర్సింహారావు, దీవెల రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుకు గురై వ్యక్తి మృతి

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త:



పాము కాటుకు గురై వ్యక్తి మరణించిన సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని కొత్త నారంవారిగూడెం గ్రామానికి చెందిన గోలిశెట్టి జగన్నాధం(60) తన మొక్కజొన్న తోటలో పనులు చేస్తుండగా పాము కాటువేసింది. దీంతో తీవ్ర అస్వస్థతకు గురికావడంతో స్థానికులు గమనించి చిట్టితల్లి అంబులెన్స్ ద్వారా అశ్వారావుపేట వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరీక్షించి మరణించినట్లు నిర్ధారించారు.

## కొనుగోలు కేంద్రాలకు ఏర్పాట్లకు సన్నాహాలు



ఇల్లెందు, ప్రభాతవార్త :

గ్రామీణీ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) నుంచి మహిళా ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా టేకులపల్లి, ఇల్లెందు మండలాల్లో పంట కొనుగోళ్లకు ఏర్పాటు చేస్తున్నారు. మండలాల్లో కూరగాయల సాగు, మొక్కజొన్న, మిరప పంటలు పండించే మహిళా రైతు ఉత్పత్తిదారుల సంఘాలు కొన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వాటిని పరిశీలించేందుకు సెర్ప్ బృందం ప్రాజెక్టు మేనేజర్లు నవీన్, శ్రీనివాస్, ఎక్సిక్యూటీవ్ మేనేజర్ దామోదర్, బెనిషన్ సీఈవో అనిరుద్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఫామ్ సునందన్, శ్రీనివాస్, ఏపీఎం దుర్గారావులు పరిశీలించారు. బుధవారం ఇల్లెందు మండలం కొమరారంలో మహిళా ఉత్పత్తిదారుల సంఘాల మిరప పంట సాగు చేసే రైతులతో క్షేత్రస్థాయి సందర్శన చేశారు. మిరప సాగు దిగుబడి, ఎకరాకు ఎన్ని క్వింటాల్లు దిగుబడి వస్తుంది, ఆ పంటను మార్కెటింగ్ విధానం ఎలా చేస్తారని, ఫ్లాంట్ లిపిడ్స్ కంపెనీతో అవగాహన ఒప్పందంతో మహిళా ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా డిసెంబర్ నుంచి మిరప పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, క్షేత్రస్థాయిలో పంట విస్తీర్ణం సర్వేలు పూర్తి చేయాలని తెలిపారు. వ్యవసాయశాఖతో సమన్వయం చేసుకొని పంట సర్వేను పూర్తి చేయాలని కోరారు. మండలంలో ప్రస్తుతం మొక్కజొన్న కొనుగోలు గురించి అందుగులబోడు గ్రామంలో రమేష్ అనే రైతుతో మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం పెట్టుబడి సాయం అందించిన వ్యాపారస్తులకు అమ్మకం జరుపుతున్నట్లు వెల్లడించారు. మార్కెట్ ధర రూ.2150 గ్రామాల వద్దే కొనుగోలు చేస్తున్నారని వివరించారు. కాకినాడ ఇతర ప్రాంతాలకు ట్రాన్స్‌పోర్ట్ ఎక్కువగా ఉండటం కొనుగోళ్లకు ఆటంకం ఏర్పడుతుందని భావించారు. కొమరారం, అందుగులబోడు తదితర గ్రామాలలో సెర్ప్ అధికారుల బృందం పర్యటించి వివరాలు సేకరించారు. కార్యక్రమంలో సీసీ కొమ్మాలు, సీఈవో ప్రగతి, సర్పంచి నందునాయక్, రైతులు రవి, సునిల్, ఉత్పత్తిదారుల సంఘాల కంపెనీ ఛైర్మన్ విజయ, వైస్ ఛైర్మన్ శివ, సరిత, గ్రామసంఘ సహాయకులు సుమలత, మంజుల, సునీల్, కృష్ణ పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## లారీ ఢీ కొని వ్యక్తి మృతి

సత్తుపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త:



లారీ ఢీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ప్రకాష్ నగర్‌లో బుధవారం చోటుచేసుకుంది. ఎస్ఐ రాము తెలిపిన వివరాల ప్రకారం బేతుపల్లి గ్రామానికి చెందిన రాయల వెంకటేష్ (64) ఇంటింటికీ తిరిగి కూరగాయలు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే బుధవారం ప్రకాష్ నగర్‌లో కూరగాయలు అమ్ముకొని తిరిగి వస్తూ రోడ్డు దాటుతున్న క్రమంలో వైజాగ్ నుంచి వస్తున్న లారీ ఢీ కొట్టడంతో వెంకటేష్‌కు తీవ్ర గాయాలైయ్యాయి. వెంటనే సత్తుపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించగా వెంకటేష్ మృతి చెందినట్లు ఎస్ఐ రాము తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కమార్తె ఉన్నారు. కుమారుడు నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## అయ్యప్ప భక్తులకు అన్నదానం

కామేపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త:

కామేపల్లి అయ్యప్ప భక్త మండలి ఆధ్వర్యంలో 41రోజుల నిత్యాన్నదానంలో భాగంగా 27వ, రోజు కన్నమాల వెంకటేశ్వర్లు గురుస్వామి కుమారుడు ప్రవీణ్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా అయ్యప్ప భక్త మండలి పీఠంలో పడిపూజ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు. ఈ పడిపూజ కార్యక్రమంలో పీఠం గురుస్వాములు తంగిళ్ళపల్లి తిరుపతయ్యస్వామి, కన్నమాల వెంకటేశ్వర్లు స్వామి, భాగం రామారావు స్వామి, కామ వెంకటేశ్వర్లు స్వామి, బంజర వెంకన్న స్వామి, కన్నమాల రాంబాబుస్వామి, హీరాలాల్ స్వామి, దుంపటి ఉపేందర్ స్వామి, నవీన్ స్వామి, రాజేష్ స్వామి, నిఖిల్ స్వామి, తిరుపతయ్య స్వామి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీనియర్ పాస్టర్ జాన్ ఎబినేజర్‌కు ఘన సన్మానం



కామేపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన సీనియర్ పాస్టర్ జాన్ ఎబినేజర్‌ను హైదరాబాద్ నారాయణగూడ బాప్టిస్ట్ చర్చి వారు ఇంటర్నేషనల్ మెన్స్‌డే సందర్భంగా బుధవారం ఘనంగా సన్మానించి ఆయన సేవలను కొనియాడారు. నియోజకవర్గ స్థాయిలో సీనియర్ పాస్టర్ జాన్ ఎబినేజర్‌ను సాంప్రదాయబద్ధంగా ఘనంగా సన్మానం చేయడం జరిగింది. గోనే సాల్మన్ టీయుసీపీఏ కమిటీ వారు, కామేపల్లి మండల పాస్టర్ ఫెలోషిప్ శ్రేణులు పాల్గొన్నారు.

## గరిడేపల్లిలో హక్కుల పరిరక్షణ సదస్సు

**కామేపల్లి,:** గరిడేపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ అవగాహన సదస్సును బుధవారం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు దేవ్‌సింగ్, బి శ్రీనివాస్‌రావు, పంచాయితీ సెక్రటరీ ఎం. రాజ్‌కుమార్ ప్రసంగించారు. హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రాజ్యాంగం కల్పించినహక్కులను వినియోగించుకోవాలని కోరారు. ఈ సదస్సులో అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.


DHANVANTHARI INSTITUTE OF PHARMACEUTICAL SCIENCES

(Approved by PCI New Delhi & Affiliated to JNTUH, Hyderabad)

SUJATHANAGAR, KOTHAGUDEM, BHADRADRI KOTHAGUDEM DIST – 507120

Phone no. [illegible]

COURSES OFFERED : B.PHARMACY & M.PHARMACY

SPOT ADMISSIONS NOTIFICATION FOR B.PHARMACY

Course wise vacancies position : B.Pharmacy : 17

Interested candidates can attend for SPOT Admission counseling to be conducted as per the guideline of the CONVENOR, EAMCET- 2022 for above mentioned vacancy on before 01-12-2022 with all original certificates and related fee.

Note: Candidates admitted under Spot Admissions are not eligible for any fee exemption /Re imbursement.

Sd/- Secretary & Correspondent




## ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులుగా బల్లా సాయికుమార్

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



యాదగిరిగుట్టలో ఈనెల 27, 28, 29 తేదీల్లో ఏఐటియూసి తెలంగాణ రాష్ట్ర మూడో మహాసభల్లో ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులుగా భద్రాచలం పట్టణానికి చెందిన ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శిగా ఉన్న బల్లా సాయికుమార్‌ను ఎనుకున్నారు. ఈ సందర్భంగా బల్లా సాయికుమార్ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నటువంటి కార్మిక వ్యతిరేక విధానాల పట్ల కార్మికులు ఎదుర్కొంటున్నటువంటి సమస్యల పరిష్కారాల కోసం ఏఐటీయూసీగా పోరాటం చేస్తామని అన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులుగా బాధ్యతలు అప్పజెప్పిన ఏఐటీయూసీ రాష్ట్ర జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. భద్రాచలం పట్టణ ఏఐటీయూసీ పట్టణ నాయకులు మారెడ్డి శివాజీ, లంకపల్లి విశ్వనాద్, నర్సింహులు, రమణమ్మ, అనిల్, అర్జున్, సైదయ్య, గోపి, రమేష్, త్రిమూర్తులు, కేశవ, రాములు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## గురుకుల పాఠశాల, కళాశాలలో కమ్యూనిటీ పోలీసు అవగాహన సదస్సు

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



భద్రాలం మైనార్టీ పాఠశాల మరియు కళాశాలలో భద్రాచలం సీ.ఐ పింగిళి నాగరాజురెడ్డి ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసు అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా విద్యార్థులు సీ.ఐకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీ.ఐ మాట్లాడుతూ .. ఈ ఆధునిక యుగంలో విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచిస్తూ అవి ఏ సందర్భాలలో మనల్ని ఇబ్బందులు కలిగిస్తాయో విద్యార్థులకు వివరిస్తూ అవగాహన కల్పించారు. అదేవిధంగా వివిధ సందర్భాలలో ఎదురయ్యే ఆర్థిక, సామాజిక, సాంకేతిక పరమైన సమస్యలకు గురైనప్పుడు పోలీసు శాఖకు సమాచారం అందించడం, సైబర్ క్రైంకు గురైనప్పుడు 1930 నెంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. అలాగే విద్యార్థులను ఉద్దేశించి క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రిన్సిపల్ రమేష్‌లాల్ హట్కర్ మాట్లాడుతూ .. సమకాలీన సమాజంలో జరుగుతున్నటువంటి సైబర్ క్రైం నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ఒత్తిడులకు లోనుకాకుండా సైబర్ క్రైం పోలీసు వారి సహాయం తీసుకోవాలని సూచించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని గంగారం గ్రామానికి చెందిన పాయం చిన్నబాబు (25) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందాడు. మృతుడు తల్లి చిన్నరాజమ్మ దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో చేసిన ఫిర్యాదులోని వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 28వ తేదీన తెల్లవారుజామున మృతుడు చిన్నబాబు ఇంటి వద్ద నుండి నారాయణరావుపేట గ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్తూ మార్గమధ్యలో పొలారిపేట గ్రామశివారులోని ద్విచక్రవాహనాన్ని అతివేగంగా నడుపుతూ అదుపు చేయలేక రోడ్డుపై పడిపోగా తలకు తీవ్రగాయాలు అయ్యాయని క్షతగాత్రుడిని భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స లు నిర్వహిస్తుండగా మంగళవారం రాత్రి మృతిచెందినట్లు ఫిర్యాదులో పేర్కొంది. మృతుని తల్లి చిన్నరాజమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దుమ్ముగూడెం ఎస్సై రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయం -కాంగ్రెస్

భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :

భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై పోరుకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక పాలన, ధరణి పోర్టల్ రద్దు చేయాలని, రైతు భీమా, రుణమాఫీ, పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయాలని, పండించిన పంటకు గిట్టుబాటుధర కల్పించాలని, రైతుల పట్ల ప్రభుత్వం అవలంభిస్తున్న మొండివైఖరిని నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో రైతు దీక్ష చేపట్టారు. దీక్షలో టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, మాజీ గ్రంథాలయ ఛైర్మన్ బోగాల శ్రీనివాస్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా కో.ఆర్డినేటర్ ఇందుల చిట్టిబాబు, చర్ల మండల కాంగ్రెస్ పార్టీ




అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, తదితరులు కూర్చోగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొలిశెట్టి రంగారావు, తాళ్ళపల్లి రమేష్‌గౌడ్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ మాట్లాడుతూ .. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని, వెంటనే ధరణి పోర్టల్‌ను రద్దు చేయడం జరుగుతుందని, మా ప్రభుత్వంలో రైతే రాజుగా ఉంటాడని, రైతు డిక్లరేషన్ అమలు చేసే విధంగానే మా ప్రభుత్వం పనిచేస్తుందని, రాష్ట్ర ప్రజలకు నచ్చిన పద్ధతిలో సువరిపాలన అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు ఎస్కె అజీం, కుంజాల రాజారాం, కొడాలి శ్రీనివాసన్, బీఎస్పీ నాయకులు ఏ.వీ.రావు, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్‌రాజ్, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు అలవాల రాజా, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలు సంఘీభావం తెలిపారు.

## ఘనంగా గురిజాడ అప్పారావు 107వ వర్థంతి వేడుకలు

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:



స్థానిక నీటిపారుదల శాఖ ప్రధాన కార్యాలయం నందు టీఎన్జీవోస్ ప్రెసిడెంట్ డెక్క నరసరావు, కార్యదర్శి గగ్గరి బాలకృష్ణ ఆధ్వర్యంలో గురజాడ అప్పారావు 107వ వర్థంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గురజాడ అప్పారావు అభ్యుదయ వాదిన కవి తెలుగు రచయిత అని, గురజాడ అప్పారావు తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి, తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీకారులలో ఒకరు. 19వ, 20వ శతాబ్ది మొదటి దశకంలోనూ అతను రచనలు ఈనాటికీ ప్రజల మన్ననలను పొందాయి అని అతను ప్రజలందరికీ అర్థమయ్యే వాడుక భాషలో రచనలు చేసారని, వీరి కన్యాశుల్కము నాటకానికి సాహితీ లోకంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నాగభూషణం, ట్రెజరర్ పడిగ నరసింహారావు,కార్యవర్గ సభ్యులు గాంధీ, బాలకృష్ణ, లింగమూర్తి, బెంటిమెన్ రాజు, కృష్ణ, నాగేశ్వరరావు, సీతారాములు, భాస్కర్, శ్రీనివాస్, పాపారావు, శ్రీదేవి, విజయకుమారి, లక్ష్మి పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా యలమంచి వంశీకృష్ణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



సీపీయం అనుబంధం తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడిగా దుమ్ముగూడెం మండలానికి చెందిన యలమంచి వంశీకృష్ణను ఎంపిక చేశారు. నల్గొండలో జరిగిన తెలంగాణ రైతు సంఘం రెండవ మహాసభలో ఈ ఎంపికను నిర్వహించారు. యువజన సంఘం మండల కమిటీ నుండి డివిజన్ అధ్యక్షుడిగా ఎదిగి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన సంఘం జిల్లా అధ్యక్షుడిగా పనిచేసి దుమ్ముగూడెం మండల వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శిగా వంశీ పనిచేశాడు. తెలంగాణ రైతు సంఘం జిల్లా మహాసభల్లో భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా వంశీని గతంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే నల్గొండలో జరిగిన ఆ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా వంశీని రాష్ట్ర నాయకత్వం ఎన్నుకున్నారు. అతిచిన్నవయస్సులోనే అంచెలంచెలుగా ఎదుగుతూ తెలంగాణ రైతు సంఘం కమిటీలో ఉండి రైతుల సమస్యలను పరిష్కరించడంలో తన వంతు పాత్ర పోషించిన యలమంచి వంశీ కృషికి దక్కిన ఫలితం అని పలువురు సీపీయం నాయకులు అభినందించారు. రాష్ట్ర కమిటీలో ఎంపిక చేయడం పట్ల రాష్ట్ర నాయకత్వానికి వంశీ ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలోని రైతుల సమస్యలపై నిరం తరం పోరాటం చేస్తానని ఈ సందర్భంగా ప్రభాతవార్తకు వంశీ తెలిపారు.

## కేజీబీవీ సిబ్బంది సమస్యలు పరిష్కారనికై నిరసన -టిపిటిఎఫ్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:




రెసిడెన్షియల్ పద్ధతిలో నడుపబడుతున్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలలో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది అతి తక్కువ జీతం పొందుతూ, శ్రమ దోపిడికి గురి అవుతూ, దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బి.రాజు, పూర్వ రాష్ట్ర కార్యదర్శి, ఉపాధ్యాయదర్శిని సంపాదకులు ఎం.రామాచారి అన్నారు. రెసిడెన్షియల్ ఉపాధ్యాయ, ఉద్యోగులతో సమానంగా రాత్రి, పగలు కేజీబీవీ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నప్పటికీ, అతి తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని, సెలవు నిబంధనలు రూపొందించి అమలు చేయాలని, వీరిని రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, గెస్ట్ అధ్యాపకులకు మేటర్నిటీ సెలవులు, సీఆర్టిలతో సమానంగా వేతనాలు చెల్లించాలని, ఆరోగ్య కార్డులు జారీ చేయాలని, అన్ని విద్యాసంస్థల లాగా రెండవ శనివారం, ఆప్షన్ సెలవులు, స్థానిక సెలవులను అనుమతించాలని, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంట్రాక్టు ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేస్తానన్న ముఖ్యమంత్రి మాటలను నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. రెన్యువల్ పద్ధతిని తొలగించాలని, నిర్వహణ నిధులు కేటాయించాలని, విద్యార్థులకు బెడ్ షీట్స్, ట్రంకు బాక్సులు, సోలార్ వాటర్ హీటర్లు, సరిపడా వసతి సౌకర్యాలు సమకూర్చాలని తదితర సమస్యల పరిష్కారానికై డిసెంబర్ మూడవ తేదీన విద్యాశాఖ కమిషనర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాన్ని చేపట్టాం అని అందరూ పాల్గొని ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సీఎం కేసీఆర్, విప్ రేగా కాంతారావుల చిత్రపటాలకు పాలాభిషేకం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని గౌతమిపురంలో గల పాండవ బస్తీలో శ్రీకృష్ణ పాండవుల ఆలయ కమ్యూనిటీ హాల్‌కి రూ.15 లక్షల నిధులను బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మంజూరు చేయడంతో నాయకులు, గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున బుధవారం శ్రీకృష్ణుడి ఆలయం వద్ద సీఎం కేసీఆర్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. గుడికి నిధులు మంజూరు చేసిన డబ్బుతో గుడికి కమ్యూనిటీ హాలు నిర్మించుకోనున్నట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రేగా కాంతారావు ఆధ్వర్యంలో పినపాక నియోజకవర్గం అభివృద్ధి విషయంలో పరుగులు పెడుతుందని, నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు. మా గ్రామంలోని శ్రీకృష్ణ పాండవులు గుడి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ రేగాకి పాండవ బస్తి మొత్తం రుణపడి ఉంటుందని వారు అన్నారు.

# ధరణి రద్దుతో పాటు రైతుల సమస్యలను పరిష్కరించాలి

## మధిరలో కాంగ్రెస్ రైతు ధర్నా

*మధిర, నవంబర్ 30, ప్రభాతవార్త :*

రాష్ట్రంలో రైతాంగానికి గుదిబండగా మారిన ధరణి పోర్టల్‌ను రద్దుచేసి రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం డిమాండ్ చేశారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మధిర నియోజకవర్గ శాసన సభ్యులు శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మధిర పట్టణంలో నియోజకవర్గ పరిధిలోని మండలాల నుండి వచ్చిన నాయకులు రైతులు భారీ ప్రదర్శన నిర్వహించి తహాశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. తహాశీల్దార్ రాంబాబుకు రైతు సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రధాన డిమాండ్‌లుగా ఉన్న రుణమాఫీ చేయాలని, గత 8ఏళ్ళుగా ప్రకృతి వైపరీత్యాల వలన జరిగిన పంట నష్టాలను వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని, ధరణి పోర్టల్ రద్దు చేసి రైతులకు న్యాయం చేయాలని, ప్రాజెక్టుల



నిర్మాణం వలన ప్రతి ఏట ముంపుకు గురి అవుతున్న ప్రాంతాల భూములకు శాశ్వత పరిష్కారం చూపాలని, సమగ్ర భూసర్వే జరిపి నిజమైన హక్కు దారులకు పట్టాపాసు పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే వివాదాస్పద భూములకు గ్రామ సభలు నిర్వహించి భూ మాన్యువల్ కూడా అందుబాటులో ఉంచాలని, 2006 అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేసి అర్హులైన అందరికి హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. 2014నాటికి ధరఖాస్తులు పెట్టుకొని పట్టాలు ఇవ్వని వారికి చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని హక్కు పత్రాలు అందించాలని, ధాన్యం కొనుగోలులో తరుగు పెరు మీద గత 2,3 సంవత్సరాలుగా మిల్లర్లు చేసిన దోపీడీ మీద పూర్తి విచారణ జరపాలని, కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన వెంటనే రైతులకు ట్రాక్ షీట్ ఇవ్వాలని, రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, ఎర్రుపాలెం, బోనకల్, ముదిగొండ, చింతకాని మండలాల అధ్యక్షులు కొమ్మినేని రమేష్, అంబటి వెంకటేశ్వర్లు, గాలి దుర్గారావు, వేమిరెడ్డి సుధాకార్‌రెడ్డి, కిసాన్ కేత్ మండలాల అధ్యక్షులు దుంప వెంకటేశ్వరరెడ్డి, వల్లూరి భద్రారెడ్డి, కొప్పుల గోవిందరావు, తలపురెడ్డి నాగిరెడ్డి, నల్లమోతు సత్యనారాయణ, తూమాటి నవీన్‌రెడ్డి,దారా బాలరాజు, అద్దంకి రవికుమార్, ఆదూరి శ్రీను, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, బొమ్మకంటి హరిబాబు, పులిబండ్ల చిట్టిబాబు, ఫయాజ్, జహంగీర్‌లతో పాటు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పోరుబాట ధర్నా విజయవంతం

*బోనకల్, నవంబర్ 30, ప్రభాతవార్త :*

తెలంగాన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, మధిర నియోజకవర్గ శాసనసభ్యులు శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు బుధవారం మధిర నియోజకవర్గ కేంద్రమైన మధిర పట్టణంలో భారీ ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల వ్యవహిరిసునతన్న తీరును నిరసిసూనత నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు ఆధ్వర్యంలో భారీ ఎత్తున నాయకులు, రైతులు హాజరైయ్యారు. అనంతరం మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వదనద నుండి ర్యాలీగా బయలుదేరి తహాశీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకొని తహాశీల్దార్‌కి ఆయా మండలాల అధ్యక్షులు, నాయకులు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్న రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఏకకాలంలో వెంటనే రుణమాఫీ, గత 8సంవత్సరాలుగా ప్రకృతి వైపరీత్యాల వలన జరిగిన పంట నష్టాలకు వెంటనే నష్టపరిహారం, ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేసి రైతులకు న్యాయం చేయాలని, అలాగే సమగ్ర భూసర్వే జరిపి నిజమైన హక్కుదారులకు పట్టాపాసు పుస్తకాలు పంపిణీ చేయాలనీ డిమాండ్ చేశారు. వివాదస్పద భూములకు గ్రామ సభలు నిర్వహించి భూ సమస్యలు పరిష్కారం చేపట్టాలని ఆన్‌లైన్ మానరతమే కాకుండా మాన్యువల్ రికార్డులను కూడా ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. 2006 అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేసి అర్హులైన అందరికి హక్కు పత్రాలు, 2014నాటికే ధరఖాస్తులు పెట్టుకొని పట్టాలు ఇవ్వని వారికి చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని హక్కు పత్రాలు అందించాలని దుర్గారావు అన్నారు. ప్రస్తుతం ధాన్యం చేతికొస్తున్న తరుణంలో కొనుగోలు కేంద్రాలలో తూకం వేసిన వెంటనే రైతులకు ట్రాక్ సిట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలులో తరుగు పెరుతో గత 2,3



సంవత్సరాలుగా మిల్లరు చేసిన దోపీడి మీద పూరినత విచారణ జరపాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన రైతు పోరుబాట ధర్నాలో సమస్యలను వెంటే పరిష్కరించాలని, లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో ప్రగతి భవన్ సైతం ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, గోవిందాపురం(ఎ) గ్రామ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్యా శ్రీనివాసరావు, యువజన కాంగ్రెస్ నాయకులు ఏసుపోగు హేమూన్, బీసీ సెల్ మండల కమిటీ సభ్యులు పంది రామారావు, బుడుగు జంగాల మండల అధ్యక్షుడు శ్రీపాటి నాగరాజు, పెద్దబీరవల్లి గ్రామ ఎస్సీ సెల్ నాయకులు గండమాల రామారావు, గొరెముచ్చు ఆనందరావు, ఆయా గ్రామాల అధ్యక్షులు, నాయకులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సంస్థాగతంగా ఎమ్మార్పీఎస్ బలోపేతమే లక్ష్యం

## నమ్మించి మోసగించిన బీజేపీకి తగిన శాస్త్రీ తప్పదు...

*మధిర, నవంబర్ 30, ప్రభాతవార్త :*

అణగారిన వర్గాలను అణగదొక్కేందుకు బీజేపీ అనుసరిస్తున్న వైఖరికి తగిన శాస్త్రీ తప్పదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ బుధవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఎమ్మార్పీఎస్ మండల సదస్సు కొండూరు రాజేష్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన నరేష్ మాట్లాడుతూ.... బీజేపీ మాదిగల పట్ల మోసపూరిత విధానాలను అవలంభిస్తుందని అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం మాదిగ జాతి 28ఏండ్లుగా రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. మాదిగ సమాజం ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి ప్రతి





పార్టీకి అండగా నిలిచి నమ్మకానికి ప్రతీక నిలబడిందని, కానీ నమ్మిన మాదిగలను మోసం చేసి పాలకులు మోసానికి ప్రతీకగా మిగిలారని అన్నారు. రానున్న శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రశేశ పెట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీజేపీ ప్రభుత్వం మీద మాదిగ జాతి ప్రత్యక్ష యుద్ధానికి సిద్దం అవుతుందని హెచ్చరించారు. భవిష్యత్ పోరాటాలకు దన్నుగా ఎమ్మార్పీఎస్‌ను సంస్థాగతంగా బలోపేతం చేయడానికి అన్ని గ్రామ, మండల నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జనవరి 6న బెంగుళూరులో ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభను నిర్వహిస్తున్నామన్నారు. మాదిగలంతా అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ కమిటీలను ఏర్పాటు చేసుకొని బెంగుళూరుకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ రాష్ట్ర అదికార ప్రతినిదులు బొర్రా భిక్షపతి, కొమ్ము శేఖర్, కూరపాటి సునీల్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఏపూరి వెంకటేశ్వరరావు, ఎంఎస్‌పీ జిల్లా బాధ్యులు తూరుగంటి అంజయ్య, కూరపాటి ప్రభాకర్, కనకపూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## గోవిందాపురం విద్యార్థికి నీట్‌లో సీటు

*బోనకల్, నవంబర్ 30, ప్రభాతవార్త :*





గోవిందాపురం నివాసి సానియా నీట్‌లో సీట్ సాధించిన సందర్భంగా గ్రామస్తులు సానియాను ఘనంగా సత్కరించారు. గాంధీ మెడికల్ కళాశాలలో సీటు రావడం, పట్టుదలతో నీట్‌లో సీట్ సంపాధించడం గోవిందాపురం గ్రామానికి గర్వకారణమని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోవింగాపురం సర్పంచ్ ఉమ్మినేని బాబు, ఉమ్మినేని రమేష్, యూత్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా అయ్యప్ప స్వామి ఉత్సవాలు



*మధిర, నవంబర్ 30, ప్రభాతవార్త :*

మధిర పట్టణంలోని అయ్యప్ప నగర్‌లో వేంచేసి యున్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో మండల పూజలుబుధవారం శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఆలయంలో 15వ వార్షిక ఉత్సవాలను స్వామి వారి విశేష అబిషేకాలతో నిర్వహించారు. వేకువజామునే గణపతి హోమం నిర్వహించి శివేలి నిర్వహించిన అనంతరం 18రకాల ద్రవ్యాలతో స్వామి వారికి అభిసేఖాలు నిర్వహించారు. గ్రామ సుభీక్షాన్ని కోరుతూ ఆలయంలో ధ్వజారోహణ నిర్వహించి పట్టణంలోని ప్రధాన సెంటర్లలో ధ్వజారోహణ చేశారు. డిసెంబర్ 7వ తేదీ వరకు జరగనున్న ఈ ఉత్సవాలలో భాగంగా డిసెంబర్ 1వ తేదీన మహా ప్రదర్శన హోమం, భగవతి సేవ, 2న మహా గణపతి పూజ, 3న సుబ్రహ్మణ్య హోమం, నాగదోష నివారనకు సర్ప బలి కార్యక్రమాలను నిర్వహించనున్నారు. 4న లక్ష్మీతులసిపూజ, 5న మృత్యంజయహోమం, 6న స్వామి వారి ఊరేగింపు పల్లివేట కార్యక్రమాలను నిర్వహించనున్నారు. 7వ తేదీన స్వామివారికి నదీస్నానం, అరట్టు ఉత్సవం నిర్వహించి మహాఅన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఉత్సవాలలో జరిగే పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు దినేష్, ఆచార్యల చేతుల మీదుగా నిర్వహించనున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన లింగాల

*మధిర, నవంబర్ 30, ప్రభాతవార్త :*



మధిర వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు బుధవారం ప్రారంభించారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ రైతు సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. రైతులు పండించిన పంటలను వారి వద్దకే వచ్చి కొనుగోలు చేయడం ఓ గొప్ప పరిణామం అని పేర్కొన్నారు. రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పాలనను అందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మనమందరం రుణపడి ఉండాలన్నారు. మాజీ ఏఈ కార్యక్రమంలో ఎంసీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, రైతు బంధు కన్వీనర్ చావా వేణుబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, జయాకర్, కౌన్సిలర్ వైవి అప్పారావు, సొసైటీ చైర్మన్ బిక్కి ప్రసాద్, స్దానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## నేడు డయల్ యువర్ ఎస్పీ

కొత్తగూడెం,క్రైమ్ ప్రభాతవార్త: భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్ జి ఐపిఎస్ ఉదయం 11:30 గంటల నుండి 12:30 వరకు డయల్ యువర్ ఎస్పీ ద్వారా ప్రజావాణీ కార్యక్రమంలో జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండనున్నారు. 08744 243666 నెంబర్ ద్వారా జిల్లా ప్రజలు ఎస్పీకి తమ సమస్యలను తెలుపుకోవచ్చని విజ్ఞప్తి చేశారు. కావున జిల్లా ప్రజలు పైన తెలిపిన నెంబర్‌కు ఫోన్ చేసి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.

## ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ నియామకాలలో అందరికీ అవకాశలు కల్పించాలి

-పూల రవీందర్

కొత్తగూడెం ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పూల రవీందర్ ఆధ్వర్యంలో సింగరేణి సెక్యూరిటీ జనరల్ మేనేజర్ హనుమంతరావుని కలిసి కార్పొరేట్ పరిధిలో కాంట్రాక్ట్ పద్ధతిన సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ నియామకం కొరకు ప్రో ఇంట్రాక్టివ్ సెక్యూరిటీ ఏజెన్సీస్ వారు నోటిఫికేషన్ ఇచ్చారని, ఈ యొక్క నోటిఫికేషన్ కేవలం కార్పొరేట్ పరిధిలో ఉన్న వారిని మాత్రమే అర్హులుగా నిబంధనలు ఉంచి కార్పొరేట్ పరిధిలో ఉన్న వారి దరఖాస్తులు మాత్రమే తీసుకున్నారని దీని వలన సింగరేణి ప్రభావిత ప్రాంతాలు, భూ నిర్వాసితులు, డిపెండెంట్ ఎంప్లాయిస్ పిల్లలు, సింగరేణి ఉద్యోగస్తుల నిరుద్యోగ పిల్లలు, వీరంతా మైన్స్‌కు, ఓసీలకు దగ్గరలో గౌతమ్‌పూర్, రుద్రంపూర్, ధన్బాద్, 4 ఇంక్లైన్, 3 ఇంక్లైన్, 5 ఇంక్లైన్‌లలో నివాసం ఉంటున్న కొత్తగూడెం సింగరేణి ఏరియా పరిధిలో ఉన్న వారికి అవకాశం ఇవ్వకపోవడం వల్ల వారికి అన్యాయం జరుగుతుందని, కావున ఆ నిబంధనను తొలగించి కొత్తగూడెం ఏరియా పరిధిలో ఉన్న వారికి కూడా అవకాశం కల్పించాలని, అదేవిధంగా సెలక్షన్ పరుగు పందెం పద్ధతిలో కాకుండా లాటరీ ద్వారా నియామకం జరపాలని మెమోరాండం ఇచ్చారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన సెక్యూరిటీ జనరల్ మేనేజర్ ఉన్నతాధికారులకు ఈ విషయం తెలియజేసి తప్పకుండా న్యాయం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పగిడిపల్లి శ్రీకాంత్, కార్తీక్, రాము, రమేష్ తదితర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు రాష్ట్ర స్థాయి డ్యాన్స్ పోటీలు విజయవంతం

కొత్తగూడెం,టౌన్ ప్రభాతవార్త: దివ్యాంగుల రాష్ట్ర స్థాయి డ్యాన్స్ పోటీలలో విజేతలకు రూ.25వేల బహుమతులను డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కళ్యాణి సుమిత్ర డ్యాన్స్ అకాడమీ అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్‌లో కళ్యాణిసుమిత్ర ఎంటర్ ప్రైమర్ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల రాష్ట్ర స్థాయి డ్యాన్స్ పోటీల ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సులేషన్ బహుమతులు, సర్టిఫికేట్, మెమొంటోలను తెలంగాణ రాష్ట్ర పబ్లిక్, హెల్త్ డైరెక్టర్, డాక్టర్ డిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాసరావు గడల ఆశీస్సులతో విజేతలకు డాక్టర్ జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ మోదుగు జోగారావు ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు అందజేశారు.

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యం

-భూసమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన

-టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ



కొత్తగూడెం, ప్రభాతవార్త : కొత్తగూడెం నియోజకవర్గం పట్టణ పరిధిలో గల జిల్లా కేంద్రంలో పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశానుసారం టీపీసీసీ సభ్యులు ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ధరణి, రైతు రుణమాఫీ, రైతు భీమా, రైతు బంధు అందేలా రైతు పండించిన గింజకు గిట్టుబాటు ధర చెల్లించి వెంటనే కొనుగోలు చేయాలని, రైతు పోడు భూమి సమస్యలు తక్షణం పరిష్కరించాలనే సమస్యలపై పోస్టాఫీసు సెంటర్ నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు భారీగా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ర్యాలీగా వెళ్ళి తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. సుమారు 4 గంటల పాటు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ .. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ కలిసి ఆడుతున్న నాటకంలో రైతులు నష్టపోతున్నారని, తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన ధరణి పోర్టల్లో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని, అసలైన యజమానికి చెందిన భూముల వివరాలు గల్లంతవుతున్న దాఖలాలు అనేకం చోటు చేసుకున్నప్పటికి పట్టించుకున్న నాధుడే లేక భూ యజమానులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి నెలకొవడంతో భూ హక్కుదారులు దిక్కుతోచని స్థితిలో మిగిలిపోయారని తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ చేస్తామని 2014లో హామీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు కాలేదని మండిపడ్డారు. బ్యాంకు అధికారులు, రుణాలు చెల్లించాలని రైతులకు నోటీసులు పంపించి వేధిస్తున్నారని ఆరోపించారు. రైతుల బ్యాంకు ఖాతానుబ్లాక్ చేస్తున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించిన రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని, లేదంటే కాంగ్రెస్ పార్టీ పక్షాన పెద్దఎత్తున నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలు వెల్లువెత్తుతాయని అన్నారు. అనంతరం తహసిల్దార్ రామకృష్ణకు మెమోరాండంను సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, లక్ష్మీదేవిపల్లి పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంథోటి పాల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, పాల్వంచ మండల అధ్యక్షులు గద్దర మేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మి మద్దతు ధర పొందాలి

-డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల



పాల్వంచ ప్రభాతవార్త: పాల్వంచ మండలంలో సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్మి ప్రభుత్వం మద్దతు ధరను పొందాలని పాల్వంచ సొసైటీ చైర్మన్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని సోములగూడెంలో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుని రాజుగా చూడాలన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్యేయం అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ ఫలాలను ప్రజలకు చేరవేస్తున్నారన్నారు. రైతులు ధాన్యాన్ని కల్లాల్లోనే ఆరబెట్టుకుని 17 శాతం తేమతో కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. రైతులకు అందుబాటులో ఉండి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడడమే సొసైటీ పాలకవర్గం కార్యవరణ అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, వైస్ ఎంపీపీ మార్గం గురవయ్య, ఎంపీటీసీ మద్దుల మోహన్‌రావు, సొసైటీ డైరెక్టర్లు కనగాల నారాయణరావు, భూక్య కిషన్, సొసైటీ సీఈఓ జి.లక్ష్మీనారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

కొత్తగూడెం, ప్రభాతవార్త : యువత ఓటు హక్కు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. ఓటు హక్కు నమోదు ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, మరణించిన వ్యక్తుల పేరు, ఓటరు జాబితా నుండి నోటీసు జారీతో తొలగింపు, ఫారం 6బి తదితర అంశాలపై బుధవారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. 17 సంవత్సరాలు నిండిన యువత భవిష్యత్ ఓటరుగా నమోదు చేసుకోవాలని, 18 ఏళ్ళు నిండేంతవరకు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా భవిష్యత్ ఓటరు నమోదుకు భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలు జారీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని సంక్షేమ, పోస్టుమెట్రిక్ వసతి గృహాల్లో ఉన్న 17 సంవత్సరాలు నిండిన విద్యార్థిని, విద్యార్థులు భవిష్యత్ ఓటరుగా తమ పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఓటర్ల జాబితా 2023 వార్షిక సవరణ కోసం 2023 జనవరి 1, ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన పౌరులు ఎవరైనా ఓటరుగా నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. యువత తమతో పాటు తమ కుటుంబం పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదోపరిశీలన చేసుకుని ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే డిశంబర్ 3,4 తేదీలలో నిర్వహించే ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో సంబంధిత ఫారాలు అందజేయాలని తెలిపారు. అలాగే డిశంబర్ 8వ తేదీ వరకు తమ సమీప పోలింగ్ కేంద్రాల్లో బిఎల్‌వోలను సంప్రదించి ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల ప్రధానోపాధ్యాయులు, నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించి తమ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల పేరును ఓటర్ జాబితాలో నమోదు చేయు విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఓటరు నమోదు సమాచారం ప్రజలకు తెలిసే విధంగా వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించి అర్హత గల వారందరూ ఓటర్‌గా నమోదయ్యేలా చూడాలని కలెక్టర్ సూచించారు. స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ప్రతినిధులు, వివిధ సంఘాల సభ్యులు తమ పరిధిలో అర్హత కలిగిన వారిని ఓటరుగా నమోదు కాని వారిని గుర్తించి అవగాహన కల్పించి జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చూడాలన్నారు. ఓటు హక్కును ఓటర్ హెల్ప్‌యాప్ ఎన్‌వీఎస్‌పీ. ఇన్,సీఈవో, తెలంగాణ.జీవోవి.ఇన్ వెబ్‌సైట్‌లోకి వెళ్ళి నమోదు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.

# దుమ్ముగూడెం వాసి డా.ఆదాంకు అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి పురస్కారం

**-హైద్రాబాద్‌లో రవీంద్రభారతిలో అవార్డు స్వీకరించిన ఏజెన్సీ వాసి**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : 73వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని దిశా గ్రామీణ అభివృద్ధి సేవా సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని సామాజిక సేవలో విశేష కృషి చేసిన కొందరిని ఎంపిక చేసి డా.బి.ఆర్.అంబేద్కర్ భారత రాజ్యాంగ స్ఫూర్తి పురస్కారం 2022 అవార్డులను ప్రకటించింది. ఈ అవార్డును భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో దుమ్ముగూడెం మండలం ఎం.కాశీనగరం గ్రామానికి చెందిన డా.గడ్డం ఆదాంను అవార్డు కమిటీ ఎంపిక చేసింది. మంగళవారం హైద్రాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో జరిగిన ఈ అవార్డుల పురస్కారం కార్యక్రమంలో



డా.గడ్డం ఆదామ్‌ను శాలువాతో సన్మానించి ప్రశంసాపత్రం, మెమోంటోను ప్రముఖులు అందించారు. ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి చైర్మన్ తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్, అల్లం నారాయణ, తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్, ప్రొఫెసర్ గంటా చక్రపాణి మాజీ తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్, డా.ఎర్రళ్ళ శ్రీనివాస్ చైర్మన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర మెడికల్ సర్వీసెస్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్, ఎం.దిశ, డా.చైద నవీన్, గౌరీశంకర్, ప్రముఖ వైద్యురాలు డా.అనురాధ, చేతులమీదుగా ఈ అవార్డును అందించారు. భద్రాచలం డివిజన్‌లోని ఏజెన్సీలో దుమ్ముగూడెం మండలానికి చెందిన మారుమూల గ్రామంలో జన్మించి సామాన్య దళిత కుటుంబంలో పుట్టి ఉస్మానియా యూనివర్సీటీలో పిహెచ్‌డీ పూర్తి చేసి డాక్టరేట్ అవార్డును గ్రహించి సామాజిక సేవలో విశేష కృషి చేసిన డా.గడ్డం ఆదామ్ అవార్డును స్వీకరించడం పట్ల పలువురు ప్రశంసించారు. వివిధ రాజకీయ పార్టీ నాయకులు, దుమ్ముగూడెం మండల ప్రజలు ఆదాంను అభినందించారు.

# దళారులను నమ్మకండి

**-ధాన్యం కొనుగోలు కేంద్రంలోనే పంటను విక్రయించుకోవాలి**

**-రైతు బంధు సమితి అధ్యక్షులు బత్తుల శోభన్‌బాబు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని రైతులు కష్టపడి పండించిన వరిధాన్యాన్ని దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకుని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను



పొందాలని దుమ్ముగూడెం మండల రైతుబంధు సమితి అధ్యక్షులు బత్తుల శోభన్‌బాబు రైతులకు విజ్ఞప్తి చేశాడు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ క్వింటా ధాన్యం రూ.2060లు, గ్రేడ్ బి క్వింటా ధాన్యం రూ.2040లుగా మద్దతు ధర ప్రకటించిందని, రైతులు తాము పండించిన వరి ధాన్యాన్ని సమీపంలో ఉన్న ప్రభుత్వ కొనుగోలు కేంద్రం వద్ద విక్రయిస్తే వారం రోజుల్లో వారి బ్యాంకు ఖాతాలో డబ్బులు జమ అవుతాయని ఆయన తెలిపారు. రైతులు తాము పండించిన వరిధాన్యం కళ్ళంలోనే ఆరబెట్టుకుని శుభ్రపరిచి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోనే అమ్మితేనే అధిక ధర రైతులకు వస్తుందని ఆయన తెలిపారు. ధాన్యం విక్రయాల్లో ఎటువంటి సమస్యలు తలెత్తినా సమీప వ్యవసాయ అధికారులకు కానీ, దుమ్ముగూడెం మండలం రైతుబంధు సమితి సభ్యులకు కానీ తెలియజేయాలని ఆయన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఆరుజిల్లాల బెంచ్‌ప్రెస్ పోటీలలో సిటీస్టైల్ జిమ్ క్రీడాకారులకు పథకాల పంట

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : ఖమ్మంలో మంగళవారం నిర్వహించిన తెలంగాణ స్టేట్ (ఆరుజిల్లాల) బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాచలం సిటీస్టైల్ జిమ్ముకు చెందిన క్రీడాకారులు అద్భుతమైన ప్రతిభను కనపరిచారు. అన్ని విభాగాలలో పతకాలను సాధించినట్లు భద్రాద్రికొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బోగాల శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. జూనియర్‌ల సెక్షన్‌లో ఎస్.భరత్‌కుమార్ 53 కేజీల విభాగంలో బంగారు పతకం, మోడం వంశీ 66 కేజీల విభాగంలో బంగారు పతకం, వి.కాశీకుమార్ 74 కేజీల విభాగంలో సిల్వర్ పతకం, జి.లీలశ్రీనివాస్ 83 కేజీల విభాగంలో బంగారు పతకం, ఎస్డీ అఫ్రిద్ 120 ప్లస్ విభాగంలో బంగారు పతకం సాధించగా సీనియర్‌ల సెక్షన్‌లో ఎస్‌భరత్‌కుమార్ 53 కేజీల విభాగంలో కాంస్య పతకం, మోడం వంశీ 66



కేజీల విభాగంలో బంగారు పథకం, ఎస్కే అబ్దుల్ కృష్ణాజీ 74 కేజీల విభాగంలో బంగారు పతకం, మాస్టర్స్‌ల సెక్షన్‌లో మంతి వెంటకృష్ణాజీ 74 కేజీల విభాగంలో సిల్వర్ పతకం, డాక్టర్ శివరామకృష్ణప్రసాద్ 83 కేజీల విభాగంలో సిల్వర్ పతకం, ఎండీ అబ్బాస్ 83 కేజీల విభాగంలో బంగారు పతకం, జి.దుర్గేశ్వరరావు 74 కేజీల విభాగంలో బంగారు పతకం, జీ.వీ.రామిరెడ్డి 94 కేజీల విభాగంలో బంగారు పథకం, ఎస్కే అబ్దుల్‌ఫరూక్ 105 కేజీల విభాగంలో బంగారు బంగారు పతకం, జి.రామ్మోహన్‌రావు 120 కేజీల విభాగంలో బంగారు పతకంలు సాధించారు. పతకాలు సాదించిన సిటీస్టైల్ జిమ్ క్రీడాకారులు మాట్లాడుతూ .. జిమ్ కోచ్ జీ.వీ.రామిరెడ్డి కఠోర శిక్షణ వల్లనే సాధించగలిగామని అన్నారు. గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయి పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపఅధ్యక్షులు వి.మల్లేష్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బోగాల శ్రీనివాస్‌రెడ్డి, బాడీ బిల్డింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు టి.వసంతరావు, పట్టణంలోని పలు క్రీడాసంఘాలు, పట్టణ నాయకులు, సిటీస్టైల్ జిమ్ విద్యార్థులు క్రీడాకారులను అభినందించారు.




# మరోమారు మానవత్వం చాటుకున్న మనం ఫౌండేషన్ అధ్యక్షుడు

**-యువత రక్తదానం చేయటంలో ముందుండాలని సూచన**

బూర్గంపహాడ్ ప్రభాతవార్త: మనం ఫౌండేషన్ ప్రారంభించిన 2 సంవత్సరాల కాల వ్యవధిలో అనేక సేవా కార్యక్రమాలు చేయటంతో పాటు ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఎందరికో రక్తదానం చేసి అందరి మన్ననలు పొందుతున్న మనం ఫౌండేషన్ ఫౌండర్ కుమ్మరపల్లి నాగరాజు బుధవారం అత్యవసర పరిస్థితుల్లో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో ఉన్న ధనమ్మ(55) అనే మణుగూరుకి చెందిన మహిళకు రక్తదానం చేసి మరోసారి మానవత్వం చాటుకున్నారు. ఇప్పటికి 13 సార్లు రక్తదానం చేసిన నాగరాజు ఎందరో యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. యువత రక్తదానం చేయటంలో కీలక పాత్ర పోషించాలి అన్నారు. రక్త దాతలు లేక అనేక మంది ప్రాణాపాయ స్థితుల్లో ఉండి ఇబ్బందులు పడుతున్నారని, కావున యువత ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని సూచించారు. రక్తదాత ప్రాణదాత అంటారు. ఎదుటి వారి ప్రాణాలు కాపాడే గొప్ప అవకాశం ఒక రక్తదాతకే ఉందని అలాంటి గొప్ప అవకాశాన్ని అందరూ దృష్టిలో ఉంచుకొని రక్తదానం చేయాలని కొరారు. 18 సంవత్సరాలు నిండిఏన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చునని, 3 నెలలకి ఒక్కసారి రక్తదానం చేయటం ద్వారా ఆర్యోగానికి మేలు కలిగే అనేక విషయాలు ఉన్నాయని ఆయన తెలియజేశారు. అత్యవసర పరిస్థితుల్లో వారి కాంటాక్ట్ నెంబర్ 9701030367 ద్వారా సంప్రదించినచో రక్తం ఇవ్వటానికి 24 గంటలు సిద్ధంగా ఉంటామని అన్నారు.



# ఐకేపీ ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని ఐకేపీ ద్వారా గతంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పునఃప్రారంభించాలని సీపీయం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ములకపాడు గ్రామంలో యలమంచి సీతారామయ్య భవన్ వద్ద జరిగిన సీపీయం పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. గతంలో ఐకేపీ ద్వారా గోవిందాపురం, ములకపాడు, ఆర్లగూడెం, సీతారాంపురం తదితర గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉండేవని, ఈ సంవత్సరం ఆ కేంద్రాలను ఎత్తివేయడం వలన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. సీపీయం పార్టీ నాయకులు యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, కొర్సా చిలకమ్మ, సరియం రాజమ్మ, యలమంచి శ్రీనుబాబు,

# సోపానాల ఆధారిత బోధన తోటే తొలి మెట్టు విజయవంతం సాధ్యం

**-ఎస్‌సిఈఆర్‌టి మెంబర్ ఉపేందర్‌రెడ్డి**

పాల్వంచటౌన్, ప్రభాతవార్త: ప్రాథమిక తరగతుల్లో తొల్లి మెట్టు విజయవంతం కావాలంటే పాఠ్యాంశ ప్రణాళికలోని సోపానాల ఆధారంగా బోధన జరగాలని ఎస్‌సిఈఆర్‌టీ మెంబర్ ఉపేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం పాల్వంచలోని స్థానిక గాంధీనగర్ ప్రాథమికోన్నత పాఠశాలను ఎస్‌సిఈఆర్‌టి బృందం సందర్శించి తొలిమెట్టు కార్యక్రమం ఎలా జరుగుతుందో పరిశీలించారు. తొలిమెట్టు విజయవంతం కావాలంటే ఖచ్చితంగా పాఠ్యాంశ బోధనలో పాఠ్యాంశ ప్రణాళికలోని సోపానాల ఆధారంగా, బోధనోప కారణాల, పాఠ్యపుస్తకాలను ఉపయోగించి బోధన చేయాలని సూచించారు. ప్రాథమిక తరగతుల్లోని పాఠాలలో ఉన్నటువంటి సామర్థ్యాలను సాధించడమే తొలిమెట్టు యొక్క లక్ష్యంగా చెప్పారు. గాంధీనగర్ పాఠశాలలోని తొలిమెట్టు కార్యక్రమం సక్రమంగా జరుగుతుందని, పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ సరైన ప్రణాళికలను ఉపయోగించి బోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఆర్టీ మెంబర్ స్వామి కూడా టీచర్ల బోధనను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా ఎఫ్‌ఎల్‌ఎన్‌డిఆరిన్వలు తుక్కాని శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్, పాఠశాల హెచ్‌ఎం ఈదయ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.






## పీకేఓసీ-2 క్యాంటిన్‌లో భోజన పథకం పునరుద్ధరించాలి

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్30:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 క్యాంటిన్‌లో భోజన పథకం పునరుద్ధరించాలని కోరుతూ బుధవారం ఓసీ-2లోని అన్ని యూనియన్ల నాయకులు మేనేజర్ మాలోతు రాయుడును కలిసి వినతి పత్రం అందజేశారు. ఎస్డీ నాసర్ పాషా, పూనెం కాంతారావు, మేకల ఈశ్వర్‌రావు, వీరమనేని రవీందర్‌రావు, ఇమాముద్దిన్, మట్టపర్తి నాగరాజు, వై.రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ కడుపులో గడ్డను తొలగించిన వైద్యులు

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్30:*



మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అరుదైన శస్త్ర చికిత్స నిర్వహించి ఓ మహిళ కడుపులో గర్భ సంచి నుంచి గడ్డను తొలగించారు. పినపాక మండలం దుగినేపల్లి గ్రామానికి చెందిన మహిళ కడుపు నొప్పితో ఏరియా ఆసుపత్రికి రాగా వైద్య పరీక్షలు నిర్వహించి బుధవారం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ విజయ్‌కుమార్ పర్యవేక్షణలో ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా శస్త్ర చికిత్స నిర్వహించారు. ఈ ఆపరేషన్ డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ శశికళ, డాక్టర్ కృష్ణప్రసాద్, వైద్య సిబ్బంది రాణి, కల్పనలు ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు.

## ఉత్తరద్వార దర్శనార్థం సెక్టార్ టిక్కెట్ల విక్రయాలు ప్రారంభం

*భద్రాచలం, ప్రభాతవార్త :*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 23.12.2022 నుండి ప్రారంభం కానున్న వైకుంఠ ఏకాదశి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించుటకు చర్యలు తీసుకోవబడుతుందని ఇట్టి ఉత్సవాలలో భాగంగా 02.01.2023న జరుగుతున్న శ్రీస్వామి వారి ఉత్తర ద్వారద దర్శనమును దర్శించగోరు భక్తుల సౌకర్యార్థం ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్లు పొందుటకు ముందస్తుగా అవకాశం కల్పించినట్లు సహాయ కార్యనిర్వహణాధికారి బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉత్తర ద్వార దర్శనమును దర్శించగోరు భక్తులు రూ.2వేలు, రూ.1000, రూ.500లు విలువ గల సెక్టార్ టిక్కెట్లను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.భద్రాచలంఆన్‌లైన్.కమ్ వెబ్‌సైన్ ద్వారా 01.12.2022న ఉదయం 11 గంటల నుంఇ పొందవచ్చునని తెలియజేశారు. మొదటి కౌంటర్‌ను కొత్తగూడెంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, రెండవ కౌంటర్ భద్రాచలంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, మూడవ కౌంటర్ ఆలయం నందు ప్రధమ టిక్కెట్లు కౌంటర్, నాలుగవ కౌంటర్ సీఆర్‌వో కార్యాలయం (తానీషా కళ్యాణ మండపం

# కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

**రైతుల శ్రేయస్సే కాంగ్రెస్ ధ్యేయం**

**మణుగూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నాయకుల నిరసన**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్30:*



రైతు సమస్యలపై బుధవారం పినపాక నియోజకవర్గ కేంద్రంలోని మణుగూరు తహసీల్దార్ కార్యాలయానికి కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి నిరసన వ్యక్తం చేసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం తహసీల్దార్ కె.నాగరాజుకు అందజేశారు. మణుగూరు పట్టణంలో రైతు సమస్యలపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కదం తొక్కారు, రైతుల శ్రేయస్సే కాంగ్రెస్ ధ్యేయమని, రైతుల పక్షాన నిరసన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న రైతాంగ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు, ప్రజా సమస్యలపై పినపాక నియోజకవర్గ కేంద్రంలోని మణుగూరు తహసీల్దార్ కార్యాలయానికి కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున తరలివచ్చి నిరసన వ్యక్తం చేసి పలు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు, ప్రజా సమస్యలు తదితర సమస్యలపై నియోజకవర్గం కేంద్రంలోని తహసీల్ధార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశామన్నారు. ధరణి పోర్టల్, పోడు భూములు, రైతు రుణమాఫీ, రైతు బంధు, రైతు భీమా పట్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అన్నదాతలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. రైతుల శ్రేయస్సే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, రైతు సమస్యలపై రైతుల పక్షాన పోరాటాలు నిర్వహిస్తామన్నారు. రైతు కోసం, రైతు సంక్షేమం కోసం రాహుల్ గాంధీ వరంగల్‌లో రైతు డిక్లరేషన్ ప్రకటించడం రైతులకు మేలు చేస్తుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను అభిస్తున్నాయని, రైతులకు వ్యతిరేకంగా పథకాలు తీసుకువచ్చారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ ద్వారా నిరుపేద రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రైతుల సమస్యలు అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి పరిష్కారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళలు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఓబీ కంపెంనీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**సకాలంలో ఓబీ లక్ష్యాలను సాధించాలి**

**జీ-7 గ్రేడ్ బొగ్గు ఉత్పత్తి జరిగేలా చర్యలు తీసుకోవాలి**

**మణుగూరు ఏరియాలో పర్యటించిన మైనింగ్ అడ్వైజరీ(కార్పోరేట్) డిఎస్ ప్రసాద్**

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్30:*



అన్ని ప్రైవేటు కంపెనీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, సకాలంలో ఓబీ వెలికితీత లక్ష్యాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని సింగరేణి సంస్థ మైనింగ్ అడ్వైజరీ (కార్పోరేట్) డిఎస్ ప్రసాద్ అన్నారు. ఆయన బుధవారం మణుగూరు ఏరియాలో ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డితో కలిసి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పీకేఓసీ, మణుగూరు ఓసీలను సందర్శించి వ్యూ పాయింట్ ద్వారా ప్రైవేటు కంపెనీలు నిర్వహిస్తున్న ఓబీ వెలికితీత ప్రక్రియ పరిశీలించారు. తొలుత ఎంఎన్‌జీ ఓసీలో పనులు నిర్వహిస్తున్న ప్రైవేటు కంపెనీ మహాలక్ష్మి ఓబీ వెలికితీత పనులు పరిశీలించి సకాలంలో నిర్ధేశించిన ఓబీ తీయాలన్నారు. అనంతరం పీకేఓసీ-4లో దుర్గా కంపెనీ పనులు పరిశీలించి ఓబీ వెలికితీతలో 40లక్షల క్యూబిక్ మీటర్లు వెనుకబడటంతో లక్ష్యాన్ని చేరుకోవడానికి తక్షణం అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. పీకే ఓసీ-2 పని చేస్తున్న వీపీఆర్ కంపెనీ 28 లక్షల ఓబీ లక్ష్యాన్ని వెనుకబడి ఉందని, యాజమాన్యం నిర్ధేశించిన లక్ష్యాన్ని తప్పనిసరిగా సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, పీకేఓసీ, మణుగూరు ఓసీ పీవోలు లక్ష్మీపతిగౌడ్, శ్రీనివాసచారి, ఎం.రాముడు, ఆయా కంపెనీల మేనేజర్లు, ఇంచార్జులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సర్వసభ్య సమావేశం

**-ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**-ఎంపీపీ గుమ్మడి గాంధీ**

*పినపాక ప్రభాతవార్త:*




మండల కేంద్రంలో గల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ అధ్యక్షతన సర్వసభ సమావేశం బుధవారం ఏర్పాటు చేశారు. సమావేశానికి పలు శాఖల అధికారులు, గ్రామపంచాయతీ సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. సమావేశంలో భాగంగా అధికారులు మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా సంబంధిత శాఖల ద్వారా జరిగిన అభివృద్ధి పనుల గురించి తెలియజేస్తూ ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. అనంతరం ఎంపీపీ గుమ్మడి గాంధీ మాట్లాడుతూ.. మండల పరిధిలో విధులు నిర్వహిస్తున్న వివిధ శాఖల అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ స్థానికంగా నెలకొన్న ప్రజా సమస్యలను గుర్తించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేయాలని ఆదేశించారు. రైతులు పండించిన ధాన్యానికి కొనుగోలు కేంద్రాలకు తరలించడానికి కావాల్సిన గొనె సంచులను సమకూర్చలని, పిఎం కిసాన్, రైతు బంధు లబ్ధిదారులకు సంబంధించిన పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. పోడు భూమికి సంబంధించి ఇంకా సర్వే కాకుండా ఉన్న పోడులను వెంటనే సర్వే చేసి గ్రామసభలను ఏర్పాటు చేయాలని అటవీ శాఖ అధికారును ఆదేశించారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కలిసి పనిచేసిన అభివృద్ధిలో పినపాక మండలాన్ని జిల్లాటని ముందు వరుసలా ఉంచేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి.శ్రీనివాసులు, ఎంపీవో బత్తిని శ్రీనివాసరావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాస్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రవిశేఖర్ వర్మ, సర్పంచులు మొగిలిపల్లి నరసింహారావు, గోగ్గల నాగేశ్వరావు, మహేష్, కృష్ణంరాజు, శివశంకర్. మహేష్, ఎంపీటీసీలు చింతపంటి సత్యం, కాయం శేఖర్, గొంది శిరోమణి, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, తహాసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రమేష్, అటవీశాఖ అధికారి లక్ష్మణరావు, అసిస్టెంట్ ఇంజనీర్ రెనాల్ట్, విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ కావ్య, ఎంఈఓ వీరస్వామి, జానంపేట ప్రభుత్వ వైద్యులు వెంకటేశ్వర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి లక్ష్యాన్ని సాధించండి

**-డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ బి.శ్రీనివాస్**



భద్రాచలం ప్రభాతవార్త: ఐటిడిఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కానిస్టేబుల్, ఎస్ఐ శిక్షణా తరగతులను ఉద్దేశించి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూరు ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. లక్ష్యాన్ని చేరాలంటే కృషి పట్టుదలతో పనిచేయాలని, ముఖ్యంగా యూనిఫాం ఉద్యోగంలో సమాజానికి సేవ చేయటానికి, సమాజంలో గౌరవం పొందటానికి అవకాశం ఉంటుందని దానికోసం కష్టపడి పని చేయాలి, ముఖ్యంగా గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు ఐటిడిఏ ద్వారా మంచి అవకాశం లభిస్తుందని దానిని వినియోగించుకొని అభివృద్ధి మార్గాన పయనించేందుకు ప్రయత్నించాలని కొరారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవడం ద్వారా అనేక విజయాలకు ఉద్యోగ జీవితంలో పొందవచ్చని దానికోసం నిరంతరం పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కొరారు. ఐటీడీఏ భద్రాచలం విద్యార్థుల కోసం అనేక శిక్షణా తరగతులు నిర్వహిస్తూ గిరిజన విద్యార్థులను అభివృద్ధి పథంలో నడిపిస్తుంది. ఈ విధంగా అనేక మంది గిరిజన విద్యార్థులకు లక్ష్యాలు చేరే విధంగా సహకరించడం గర్వకారణం అని అన్నారు. గిరిజనుల అభివృద్ధికి విద్యా వికాసమే మార్గమని దాన్ని గుర్తిస్తే లక్ష్యాలు సాధించడం సులభమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో డేవిడ్‌రాజ్, పిఇటిసి ప్రిన్సిపాల్ టి.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు పంచిన డబుల్‌బెడ్‌రూంలకు హక్కుపత్రాలు ఇవ్వాలి



భద్రాచలంక్రైం, ప్రభాతవార్త: భద్రాచల పట్టణంలోని ఏఎంసీ కాలనీ సమీపంలో నిర్మించినటువంటి డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను 2018లో 88 మంది లబ్ధిదారులకు ఇచ్చారని, ఇచ్చినటువంటి ఇండ్లుకు లబ్ధిదారులకు ఎటువంటి హక్కుపత్రాలు ఇంతవరకు ఇవ్వలేదని కావున తక్షణమే లబ్ధిదారులందరికీ కూడా ఇంటి పన్నులు వేసి కరెంటు మీటర్లు కూడా వారి పేరుతో మార్పు చేయాలని కోరుతూ బుధవారం భద్రాచలం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులతో స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్‌యాదవ్‌కి, గ్రామపంచాయతీ ఈవో వెంకటేశ్వర్లుకి వినతిపత్రాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి మాట్లాడుతూ.. 2018లో 88 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించి ఎటువంటి హక్కు పత్రాలు ఇవ్వకపోవడం శోషనీయమన్నారు. మరలా రెండో విడత కూడా డబుల్ బెడ్ రూములు ఇచ్చే దానికి ప్రభుత్వం సిద్ధపడుతున్నందున ఇచ్చిన వారికి వెంటనే ఇంటి పన్నులు వేసి కరెంటు మీటర్లు వారి పేరుతో మార్పించి వారికి హక్కులు కల్పించాల్సిందిగా అధికారులను కోరినట్టు తెలిపారు. కావున సంబంధిత అధికారులు వెంటనే పరిశీలించి ఇంటి పన్నులు వేస్తామని ఆ విధంగా హక్కు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.బ్రహ్మాచారి పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్, సుబ్బు, చారి తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ దవాఖానాల ద్వారా ఇంటి చెంతనే ఉచిత వైద్య సేవలు

వైద్య విభాగం ఖమ్మం, నవంబర్ 30 ప్రభాతవార్త: బస్తీ దవాఖానాల ద్వారా పట్టణ పేదలకు ఇంటి చెంతనే ఉచిత వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ వైఎస్ఆర్ నగర్‌లోని బస్తీ దవాఖానాను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులకు అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి రోజుకు ఎంత మంది పేషంట్లు వస్తున్నది, ఎక్కువగా ఏఏ వ్యాధుల వారు వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలన చేశారు. రోజుకు 40 నుండి 45 మంది పేషంట్లు వస్తున్నట్లు, డ్రెస్సింగ్ కొరకు ఎక్కువ మంది వస్తున్నట్లు వైద్యాధికారి కలెక్టర్‌కు వివరించారు. సహాయక సిబ్బందిని కేటాయింపుకు కోరారు. ప్రతి మంగళవారం డయాబెటిక్ డే నిర్వహిస్తున్నట్లు, ప్రతి గురువారం ఏఎన్సి కేసులు చూస్తున్నట్లు, ఏఎన్సి రిజిస్టర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోగులకు మొదటి అంతస్థులో వెళ్లుటకు ఇబ్బందులు పడుతున్నట్లు, గ్రౌండ్ ఫ్లోర్‌లో మార్చుటకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.



కలెక్టర్ తనిఖీ సందర్భంగా డిఆర్ఓ శిరీష, వైద్యాధికారి డి.మౌర్య,స్టాఫ్ నర్స్ చైతన్య తదితరులు ఉన్నారు.




## నిర్మాణంలో ఉన్న వంతెన కూలి ఇద్దరికి తీవ్రగాయాలు

మణుగూరు,రూరల్,ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు బిటిపిఎస్ బొగ్గు రవాణా చేసేందుకు బిటిపిఎస్ యజమాన్యం చేపడుతున్న రైల్వే వంతెన నిర్మాణ పనుల్లో భాగంగా బధవారం మండల పరిధిలోని చెరువుముందు సింగారం,విప్పల సింగారం గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయి.కార్మికులు సుమారు రాత్రి 8.30గంటల సమయంలో కారు చీకటిలో పనులను వేగవంతంగా ముగించాలనే తొందరలో బేస్‌మట్టం వేయకుండా క్రింద భాగంలో సపోర్టు బల్లలు వేయడంతో పైన ఉన్న ఇనుపరాడ్లు ఒక్కసారిగా కూలి పనులు చేస్తున్న ఇద్దరు వ్యక్తులకు తీవ్రగాయాలు అయ్యాయి.వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఏరియా ఆసుపత్రికి తరలించారు..



## డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణ పురోగతిని తనిఖీ చేసిన కలెక్టర్

కార్పొరేషన్,నవంబర్ 30 ప్రభాతవార్త: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్లిపురం,వైఎస్ఆర్ నగర్‌లో నిర్మిస్తున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణ పురోగతిని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ బుధవారం క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పనులు త్వరగా పూర్తయితే బిల్లులు వెంటనే వస్తాయని ఆయన తెలిపారు. వర్కర్లను పెంచాలని, అన్ని బ్లాకుల్లో పనులు చేపట్టాలని ఆయన అన్నారు. పనుల్లో రోజువారి పురోగతి ఉండాలని, రోజు పనులు జరిగేటట్టు పర్యవేక్షణ చేయాలన్నారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తేవాలని, ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం కావున అధికారులు వ్యక్తిగత శ్రద్ధ వహించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, డిఆర్వో శిరీష,ఆర్అండ్‌బి ఇఇ శ్యామ్ ప్రసాద్, డబుల్ బెడ్‌రూమ్ డిఇ టి. కృష్ణారెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రైతు రాజ్యం రావాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యం

## రాంరెడ్డి గోపాల్‌రెడ్డి



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: దేశంలో, రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకుండా నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయని రైతు రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందని ఇల్లెందు నియోజకవర్గ కోఆర్డినేటర్ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, జిల్లా నాయకులు లక్కినేని సురేందర్, చీమల వెంకటేశ్వర్లు, డాక్టర్.గుగులోత్ రవి, రాంచందర్‌నాయక్‌లు అన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారానికై పిసిసి ఛీఫ్ రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు బుధవారం ఇల్లెందు నియోజకవర్గ కేంద్రంలోని జగదాంబ్ సెంటర్‌వద్దగల వైఎస్సార్ విగ్రహం వద్ద నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే రైతులకు అనేక పథకాలను తీసుకొచ్చామన్నారు. వైఎస్ హయాంలో వ్యవసాయానికి నీరందించాలనే దృఢసంకల్పంతో సుమారు 21 ప్రాజెక్టులతో ఒకే సారి ప్రారంభించారని అన్నారు. రైతులకు రుణమాఫీ, రుణాల పంపిణీ వంటి అనేక కార్యక్రమాలు కాంగ్రెస్ హయాంలోనే జరిగాయని అన్నారు. నేటి ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీలను గుప్పించి వాటిని విస్మరించడంతో పాటు రైతులను ఇబ్బందులకు గురిచేసేందుకు ధరణిపోర్టల్‌ను ప్రవేశపెట్టి రైతులకు పట్టాలు మంజూరు చేయడంతో పాటు ప్రభుత్వం ద్వారా అందే అనేక పథకాలకు రైతులను దూరం చేస్తున్నారని అన్నారు. రైతుబంధు, రైతుభీమా, రుణమాఫీ పథకాలు అర్హులైన రైతులకు అందకా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో పోడు రైతులు ఆత్మహత్యలు చేసుకోవడంతో పాటు జీవనోపాధిని కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో పోడు రైతులకు పట్టాలిచ్చిన విషయాన్ని సైతం గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఒక వైపు పోడు రైతులకు హామీలను గుప్పిస్తూనే మరోవైపు అటవీ అధికారులకు పోడు భూములను లాక్కోమంటూ ఆదేశాలను జారీ చేస్తున్న తరుణంలో ఏజెన్సీ ప్రాంతంలో అటవీ అధికారులకు, పోడు రైతులకు మధ్య ఘర్షణ వాతావరానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ కార్యవర్గంలో ఇల్లెందు నుంచి ప్రాతినిధ్యం





ఇల్లెందు, ప్రభాతవార్త : ఏఐటీయూసీ నూతన తెలంగాణ రాష్ట్ర కార్యవర్గంలో ఇల్లెందు ప్రాంతానికి ప్రాతినిధ్యం లభించింది. ఏఐటీయూసీ రాష్ట్ర మూడో మహాసభలు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట రెడ్డి పంక్షన్ హాల్‌లో ఈనెల 27 నుంచి 29 వరకు జరిగాయి. ఈ మహాసభలో తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని, నూతన కౌన్సిల్‌ను మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలకు ఇల్లెందు నియోజకవర్గం నుంచి రాష్ట్ర సమితిలో ప్రాతినిధ్యం దక్కింది. నూతన కార్యవర్గం సభ్యులుగా అధనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్యను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన రాష్ట్ర సమితి సభ్యులుగా మూడోసారి డిప్యూటీ ప్రధాన కార్యదర్శిగా కె.సారయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శిగా ఉన్న దేవరకొండ శంకర్‌ను రెండోసారి రాష్ట్ర సమితి సభ్యులుగా ఎన్నుకున్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర సమితిలో ఇల్లెందు ఏరియా ప్రాతినిధ్యం దక్కడం వలన కార్మిక వర్గ పోరాటాలను మరింత ముందుకు తీసుకపోవడానికి దోహదపడుతుందని ఈ ప్రాంత పోరాటాలకు పునాది అని వీరి ఎన్నిక పట్ల రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి బ్రహ్మాం, సీపీఐ పట్టణ మండల కార్యదర్శులు బంధం నాగయ్య, ఉడుత ఐలయ్య, ఏఐటీయసీ డివిజన్ కార్యదర్శి ఎండి నజీర్‌అహ్మద్, అధ్యక్షుడు జంగంపల్లి మోజెస్, టీజేఎస్ రాష్ట్ర సమితి సభ్యులు గుగులోత్ కృష్ణ, శంషుద్దీన్, వడ్డ శ్రీనివాస్, భాషపాక రవి, వార్డు కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, బంటు యాదగిరి, బొల్లి కొమరయ్య, వలి హర్షం వ్యక్తం చేశారు.

# జిల్లా అకాడమిక్ టాస్క్ ఫోర్స్ ఉత్తర్వులను నిలిపివేయాలి



టేకులపల్లి, ప్రభాతవార్త: జిల్లా ఆకాడమిక్ టాస్క్ ఫోర్స్ ఉత్తర్వులను వెంటనే నిలిపేయాలని టేకులపల్లి మండల టిఎస్ పీఆర్టీయు అద్యక్ష,కార్యదర్శులు గుగులోత్ మోతిలాల్,టి. సర్కార్‌లు బుధవారం డిమాండ్ చేశారు. తొలి మెట్టు అమలులో భాగంగా కాంప్లెక్స్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు విద్యాశాఖ అధికారులు ,జిల్లా కలెక్టర్లు పర్యావేక్షిస్తు న్నప్పటికి ఆదనంగా మళ్లి జిల్లా అకాడ మిక్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం సరైంది కాదన్నారు. విద్యావ్యవస్థలో ప్రాథమిక పాఠశాలో పని చేసే ఎస్‌జిటి ఉపాధ్యాయుల మీద తీవ్ర ఒత్తిడి పెంచుతూ తీసుకునే అసంబద్ధ నిర్ణయాలను ఉపసంహరించుకో వాలన్నారు. బహుళ తరగతి, బహుళ విషయ బోధన, సాధ్యం కాని సమయసారిని, బోధనేతర పనులు వీటన్నిటికి పరిగణలోకి తీసుకొకుండా కేవలం కాంప్లెక్స్ స్థాయి నుండి విద్యాశాఖ కార్యదర్శి వరకు పర్యవేక్షణ పేరుతో తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని అన్నారు. మళ్లి జిల్లా అకడమిక్ టాస్క్ ఫోర్స్ అంటూ ఎస్‌జిటి ఉపాధ్యాయులను దోషులుగా చిత్రీకరించడంను ఖండించారు .క్షేత్రస్థాయిలో పుస్తకాలు కూడా వందశాతం పరఫరా కాలేదని,మరోవైపు టిఎల్‌ఎం తయారు చేయాలని ఒత్తిడికి గురి చేస్తూ దానికి సంబంధిం చిన నిధులు కూడా విడుదల చేస్తా మని స్పష్టత ఇవ్వలేదు,ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామి కూడా నెలవేరలేదని, బోధన అభ్యసన ప్రక్రీయ మానసికవైనదని, విద్యార్థి యొక్క ప్రజ్ఞాస్థాయిత పాటు వారి అర్థిక స్థితిగతులు ఇలా ఎన్నో ఇతర అంశాలు ప్రభావితం చేస్తాయని కేవలం ఎస్జీటి ఉపాధ్యాయుల వలనే ఆశించిన ఫలితాలు రావడం లేదని భావించడం సరికాదన్నారు. ఇప్పటికైన టాస్క్‌ఫోర్స్ ఉత్తర్వులను నిలుపదల చేసి ఎస్జీటి ఉపాధ్యాయులపై పెరుగుతున్న తీవ్రమైన ఒత్తిడిని తగ్గించి అభ్యసన ఫలితాలు సాధనలో సంఘాలతో చర్చించి తగిన ప్రణాళికలు రూపొందించాలని డిమాండ్ చేశారు.

# జేకే-5 ఓసీ సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్‌పై రివ్యూ సమావేశం



ఇల్లెందు, ప్రభావార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలోని వైసీఓఏ క్లబ్‌లో బుధవారం సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్‌పై రివ్యూ సమావేశం జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షులుగా ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు వ్యవహరించారు. ముఖ్య అతిథిగా డైరెక్టర్ ఆఫ్ మైన్స్ (ఎలక్ట్రికల్) ఎస్.ఆనంద్వేల్, విశిష్ట అతిథిగా డీడీఎంఎస్ (ఎలక్ట్రికల్) గౌరవ్ లద్దాలు పాల్గొన్నారు. ఇల్లెందు ఏరియాలో పనిచేసే వివిధ గనులు, డిపార్ట్మెంట్స్‌లోని ప్రాజెక్టు అధికారులు, ఏరియా ఇంజనీర్, మేనేజర్లు, ప్రాజెక్టు ఇంజనీర్లు, గ్రూప్ ఇంజనీర్లు, రక్షణాధికారులు, వర్క్‌మెన్ ఇన్స్‌సెక్టర్లు ఇతర అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా అందరూ రక్షణ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ రివ్యూ మీటింగ్‌పై యాక్షన్ టేకెన్ రిపోర్ట్‌ను సేఫ్టీ అధికారి ఎ.జి.శివప్రసాద్, పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఇల్లెందు ఏరియాలోని వివిధ గనులు, డిపార్ట్‌మెంట్లలో రక్షణపై తీసుకుంటున్న చర్యలను అదే విధంగా రక్షణపై అవగాహన పెంచడం కొరకు నైపుణ్యతను పెంపొందించడం కొరకు రక్షణ నిర్వహణపై ప్రణాళికను తయారు చేయడం వంటి అంశాలను సేఫ్టీ ఆఫీసర్ వివరించారు. కార్యక్రమంలో ఎస్వోటూ జీఎం బండి వెంకటయ్య, కేవసీ ప్రాజెక్టు అధికారి ప్రహ్లాద్, జేకేఓసీ మేనేజర్ పూర్ణచందర్, ప్రాజెక్టు ఇంజనీర్లు శివశంకర్, చిన్నయ్య, రక్షణాధికారి శివప్రసాద్, వర్క్‌మెన్ ఇన్స్‌స్పెక్టర్లు, ఏరియాలోని ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్లు, ఎలక్ట్రీషన్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## భాజపాలో చేరిన 20కుటుంబాలు



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: ఇల్లెందు మండలం రొంపేడు, కొమరారం గ్రామాల నుంచి భారతీయ జనతాపార్టీలో 20 కుటుంబాలు చేరాయి. ఇల్లెందు మండల అధ్యక్షులు జర్పుల రాంచందర్ ఆధ్వర్యంలో బుధవారం పార్టీలో చేరిన వారికి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాళ్ల సోమసుందర్, నియోజకవర్గ ఇంఛార్జీ బాలగాని గోపి, జిల్లా అధికార ప్రతినిధి రాంచదంర్‌నాయక్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీ గెలుపు ఖాయమన్నారు. భాజపా ప్రవేశపెడుతున్న పథకాలకు ఆకర్షితులై నరేంద్రమోడీ పాలనను బలపరుస్తూ అనేక మంది భారతీయ జనతాపార్టీలోకి వస్తున్నారన్నారు. ముమ్మందు భారతీయ జనతాపార్టీలో చేరికల పరంపర కొనసాగుతుందని స్పష్టం చేశారు. కార్యకర్తలు, నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ నిరంకుశ పరిపాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, కేంద్రం ద్వారా రాష్ట్ర ప్రజలకు చేకూరుతున్న లాభాలను సైతం వివరిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పేర్కొన్నారు.

## క్రీడా ప్రాంగణాలను త్వరగా పూర్తి చేయాలి



టేకులపల్లి, ప్రభాతవార్త: మండలంలోని పలు పంచాయతీలలో క్రీడా ప్రాంగణాల పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి మధుసూదన్‌రాజు అదేశించారు. బుధవారం మండలంలోని రోళ్లపాడు, తొమ్మిదోమైలుతండా, బేతంపూడి, గోల్యాతండా, టేకులపల్లి, ముత్యాలంపాడు ఎక్స్‌రోడ్, సులానగర్, చింతలంక, బిల్లుడుతండా గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలను పరిశీలించారు. పంచాయతీ సిబ్బంది మొక్కల నిర్వహణ సరిగా చేయాలని ఆదేశించారు. తెలంగాణకు క్రీడా ప్రాంగణాల పనుల పురోగతిపై, నర్సరీ పనుల పురోగతిపై తెలుసుకుని సిబ్బందిని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఇంచార్జీ ఎంపీడీవో గణేష్‌గాంధీ, ఏపివో కాలంగి శ్రీనివాస్, ఈసి తిరుపతయ్య, బిల్లుడుతండా గ్రామపంచాయతీ సర్పంచ్ అజ్మీర గలక, కార్యదర్శులు కృష్ణకుమారి, మీనాకుమారి, శ్వేత, పవిత్ర, భవాని, రమాదేవి, కిరణ్,టీఏలు ధనలక్ష్మి, భీముడు, స్వప్న, ఎఫ్ఎలు వీరభద్రం, సరిత, లకన్, వీరన్నలు పాల్గొన్నారు.

## ఇల్లెందు పురపాలకానికి రూ.14కోట్లు మంజూరు



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు పురపాలకానికి ప్రత్యేక అభివృద్ధికై రూ.14 కోట్ల నిధులను రాష్ట్ర పురపాలక, ఐటిశాఖా మాత్యులు కేటీఆర్ మంజూరు చేసినట్లు ఇల్లెందు ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ తెలిపారు. పురపాలక అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తున్న తరుణంలో మరింత అభివృద్ధే లక్ష్యంగా టెక్నికల్ సాంక్షన్‌లో బాగంగా రూ.14కోట్ల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిస్థితిపై మంత్రి కేటీఆర్ పూర్తిస్థాయిలో అడిగి తెలుసుకున్నారని తెలిపారు. జరగబోయే అభివృద్ధి పనులకు వివరాల మంత్రి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఉత్తమ మున్సిపాలిటీగా అవార్డులు సాధించిన నేపథ్యంలో మంత్రి సంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఇల్లెందు పురపాలకానికి మరో రూ.14కోట్లు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. నియోజక అభివృద్ధికి కేసీఆర్, కెటిఆర్ సహకారంతో అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తామని అన్నారు.

# ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

దమ్మపేట రూరల్ ప్రభాతవార్త

: ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిత్యం శ్రమిస్తుందని, అందుకోసం పట్టణాల్లో, పల్లెల్లో పల్లెదవాఖానాలు ఏర్పాటు చేస్తుందని, అవకాశం లేని ప్రాంతాలలో మెగా వైద్యశిభిరాలను నిర్వహిస్తూ, రోగులను ఆరోగ్య వంతులుగా చేసేందుకే కెసిఆర్ పరితపిస్తున్నారని ాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం అల్లిపల్లి గ్రామంలో ఐటిడిఏ సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెగావైద్యశిభిరాన్ని లాంచనంగా ప్రారంభించారు. సంపూర్ణ ఆరోగ్యవం తులను తెలంగాణ రాష్ట్రంలో చూడాలన్నదే కెసిఆర్ లక్ష్యమని, విద్య, వైద్యం కొరకు లక్షల కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నారని ఆయన అన్నారు. ' ఆరోగ్యమే మహాభాగ్యం ' అన్నచందంగా సంపూర్ణ ఆరోగ్య వంతుడే నిజమైన ధనవంతుడన్నారు. నియోజక వర్గంలో ఇప్పటికే 7గురు వైద్యనిపుణులు ఉన్నప్పటికి ప్రత్యేకంగా మహిళా వైద్యురాలు కావాలని అక్కడి ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు కోరడంతో ఉన్నతాధికారులతో మాట్లాడి మహిళా నిపుణులైన గైనకాలజిస్ట్ వైద్యురాలు స్వర్ణలతను నియమించడం జరిగిందన్నారు. దమ్మపేట పిహెచ్‌సిలో అందరికీ అందుబాటులో మహిళా వైధ్యురాలు మాధురి తన సేవలను నిర్వహిస్తుందని, అధనంగా మరొక ఇద్దరిని త్వరలోనే నియమించడానికి అన్ని ఏర్పాట్లను సమకూర్చడం





జరిగిందన్నారు. అల్లిపల్లి వంటి మారుమూల పల్లె గ్రామంలో మెగా వైధ్యశిభిరం ఏర్పాటు పట్ల ఐటిడిఏ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ట్రైనీ వైధ్యులు ,స్థానిక ప్రజా ప్రతినిధులు , వైద్యసిబ్బంది యంయల్ఏను శాలువాతో సత్కరించారు.

**విశేష స్పందన :** పల్లెప్రాంతంలో ఏర్పాటు చేసిన మెగా వైధ్యశిభిరానికి విశేష స్పందన వచ్చింది. శిబిరంలో మహిళలకోసం ప్రత్యేకంగా గైనకాలజిస్ట్, చెవి, ముక్కు, గొంతు, ప్రత్యేక నిపుణులు, కంటి వైద్యనిపుణులు, సామాజిక రోగనిర్ధారణ. స్కానింగ్, జనరల్ మెడిసిన్ పంపిణీ వంటి పలు సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు గత వారం రోజులుగా పిహెచ్‌సి సూపర్‌వైజర్ రామారావు చేసిన ప్రచారం వల్లనే విశేష స్పందన వచ్చినట్లు డిపియంఓ శ్రీనివాసరావు, హెచ్ఇవో దుర్గయ్యలు తెలిపారు. శిభిరంలో 500 మంది పైగా రోగులు హాజరయ్యారు. 85 మంది గర్భిణీ మహిళలు, 312 మంది సాధారణ రోగులు, 64మంది కంటి సంబందిత సమస్యలు, చెవి,ముక్కు,గొంతు సంబందిత సమస్యలతో కూడిన రోగులకు పరిక్షలు జరిపి మందులు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ బెల్లం నాగమణి, పెద్దకాపు నాగేశ్వరరావు, ఆళ్ళ జంగం,జమ్ముల రమేష్, జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరావు, యంపిపి సోయం ప్రసాద్, వైస్ యంపిపి దారా మల్లిఖార్జునరావు, యంపిడివో చంద్రశేఖర్, పామాయిల్ సంఘం డైరెక్టర్ దారా యుగంధర్, టిఆర్‌యస్ మండల అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు,యార్లగడ్డ బాబు, వైద్యులు గైనకాలజిస్ట్ బింధు పల్లవి, జనరల్ మెడిసిన్ పుష్ప, ఇయన్‌టి వైధ్యులు శ్రీలత, ఆప్తాలమిక్ నిపుణులు వినయ్‌కుమార్, పిహెచ్‌సి వైధ్యులు మాధురి, శృతి, ఆశా వర్కర్లు, స్టాప్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం:తాటి

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

పలు రైతాంగ సమస్యలపై అధిష్ఠానం పిలుపు మేరకు కాగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ స్థాయిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ప్రధాన సెంటర్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈక్రమంలో స్థానిక పొట్టి శ్రీరాములు విగ్రహానికి, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంకు చేరుకొని సమస్యలపై చల్లా ప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు ఈ నేపధ్యంలో తాటి మాట్లాడుతూ రైతాంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం





విఫలమైందని అన్నారు. పోడు సాగుదారులపై అక్రమంగా బనాయించిన కేసులు ఎత్తివేయాలని, ఫారెస్ట్, రెవెన్యూ అదికారులు సమన్వయంతో పనిచేసి పోడుదారులకు పట్టాలు ఇవ్వాలని, సర్వేలతో కాలయాపన చేయకుండా సాగు చేసుకుంటున్న పేదలకు భూమి హక్కుపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రైతులకు రుణమాఫీ చేయాలని, ధరణి పోర్టల్ రద్దుచేయాలని, రైతుభీమా ప్రతీ రైతుకు ఇవ్వాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సున్నం నాగమణి, మొగళ్ళపు చెన్నకేశవరావు, వగ్గెల పూజ, వేముల భారతి, తాండ్ర ప్రభాకర్‌రావు, సుంకవల్లి వీరభద్రరావు, తుమ్మా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు దవాఖానాలు వద్దు, ప్రభుత్వ దవాఖానాలే ముద్దు

అన్నపురెడ్డిపల్లి, ప్రభాతవార్త

తెలంగాణా ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి ప్రజల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని కే.సి.ఆర్ ప్రవేటు దవాఖానాలకు ధీటుగా ప్రభుత్వ దవాఖానాలలో అన్ని సదుపాయలను ఏర్పాటు చేశారని హెల్త్‌అసిస్టెంట్ కోటేశ్వరరావు అన్నారు. ప్రభుత్వ దవాఖానాలలో పని చేసే సిబ్బంది ప్రవేటు దవాఖానాలలో ఆరోగ్యపరీక్షలు చేయించుకుంటారనే మాటలను తోసి పుచ్చుతూ తన కుమార్తెకు యర్రగుంట ప్రభుత్వ దవాఖానాలో నార్మల్ డెలివరీ చేయించి పలువురికి ఆదర్శంగా నిలిచారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కంటేప్రభుత్వ దవాఖానాలలో సదుపాయాలు మెరుగయ్యాయని, తొందరపడి ప్రవేటు దవాఖా నాలకు వెళ్ళి సిజేరియన్ చేయించుకోవద్దని, ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్భవతుల వివరాలను స్థానిక అంగన్‌వాడీల ద్వారా నమోదుచేసుకుని నార్మల్ డెలివరీ అయ్యేలా యోగాలు, పలు రకాల ఆరోగ్య సలహాలతో పాటు మందులను కూడాఉచితంగా అందించటం జరుగుతుందని, ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు చేయించుకున్న వారికి ప్రభుత్వం కూడా ప్రోత్సాహకాలను అందిస్తుందన్నారు. అపోహలు మాని ప్రభుత్వ దవాఖానాలలో సుఖ ప్రసవాలు జరిగేలాచూసుకోవాలని కోరారు. వైద్యాధికారి ప్రియాంక మాట్లాడుతూ జిల్లా వైద్యాధికారి దయానంద స్వామి ఆదేశాల మేరకు తమ ఆరోగ్య కేంద్రంలో సుఖ ప్రసవాలకు ప్రాధాన్యత ఇస్తూ తమ సిబ్బందికి సలహాలు, సూచనలు ఇస్తూ మండల పరిధిలోని



గర్భవతులను సుఖప్రసవాలకు సిద్ధంచేస్తున్నావని, నవంబరు నెలలో ఇప్పటికే 10మంది గర్భిణీల కు సుఖప్రసవాలు జరిగాయని తెలియజేశారు. ప్రజలు, కుటుంబ సభ్యులు సహకరిస్తే ఇంకాఎ క్కువ సాధారణ ప్రసవాలు జరుగుతాయన్నారు. తమ ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తూ తన కూతురికితమ ఆరోగ్య కేంద్రంలో సుఖప్రసవం చేయించిన హెల్త్ అసిస్టెంట్ కోటేశ్వరరావును అభినందించారు.

## ఆర్ఎంపి, పిఎంపి జిల్లా అధ్యక్షునిగా జగదీష్

అశ్వారావుపేట టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్ఎంపి, పిఎంపి జిల్లా అధ్యక్షునిగా అశ్వారావుపేట ఆర్ఎంపి వైద్యుడు సత్యవరపు జగదీష్ ఏకగ్రీవంగా నియాయకం కాబడ్డారు. బుధవారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ఆర్ఎంపి, పిఎంపి అధ్యక్షులు అధ్యక్షులు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కాగా అశ్వారావుపేటకు చెందిన సత్యవరపు జగదీష్ జిల్లా అధ్యక్షునిగా ఏకగ్రీవంగా నియామకం కాబడ్డారు. ఈ నేపధ్యంలో ఆయను పలువురు అభినందించి సత్కరించారు. ఈకార్యక్రమంలో అశ్వారావుపేట ఆర్ఎంపి వైద్యులు వై సతీష్‌బాబు, వి సత్యనారాయణ, బాబా, మౌలానా, టి కృష్ణ, ప్రేమ్‌సాగర్ పాలొన్నారు.




## మండలంలో పర్యటించిన జిల్లా వ్యవసాయ అధికారి



దమ్మపేట, నవంబర్ 30 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యవసాయ అధికారి కె అభిమన్యుడు బుధవారం దమ్మపేట మండలంలో పర్యటించి పంటలను పరిశీలించారు. మండలంలోని బాలరాజుగూడెం, పట్వారిగూడెం గ్రామాల్లో పర్యటించిన ఆయన రైతులకు సంబంధించి పంటల నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. అదే విధంగా పిఎం కిసాన్‌ద్వారా రైతులు తప్పనిసరిగా ఈకేవైసి చేయించుకోవాలని రైతులకు సూచించారు. అదే విధంగా గ్రామాల్లో పర్యటించి రైతులకు ఈకెవైసి యొక్క ప్రాముఖ్యత, పంటలు నమోదు చేసుకోవాల్సిన అవసరాన్ని సూచించారు. అదే విధంగా మండల వ్యవసాయ అధికారులకు ఆయన పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి సాయి నారాయణ, మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, విస్తరణ అధికరి ఎన్ రవీందర్, బాలరాజుగూడెం సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో మైనార్టీ కళాశాల విద్యార్థిని ప్రతిభ

అశ్వారావుపేట టౌన్, నవంబర్ 30 ప్రభాతవార్త:



స్థానిక మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థిని జాతీయ స్థాయిలో నిర్వహించిన పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబర్చింది. ఈ మేరకు బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ కె లిల్లీ సుజన్ శారా మాట్లాడుతూ కళాశాలలో ద్వితియ సంవత్సరం చదువుతున్న ఎండి నజియా బిఎన్ఎస్‌టి, బైజ్యూస్ వారు సివిల్స్ కేటగిరీలో నేషనల్ శిక్ష టాలెంట్ టెస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన పరీక్షలో 47వ ర్యాంకు సాధించడం జరిగిందని అన్నారు. దీంతో బిఎన్ఎస్‌టి సంస్థ తరపున విద్యార్థినికి మూడు సంవత్సరముల పాటు డిగ్రీతో పాటు సివిల్స్‌లో కోచింగ్‌ని హైద్రాబాద్‌లో ఉచితంగా అందిస్తారని అన్నారు. అంతేకాకుండా నెలకు రూ.8500లు స్టైఫండ్ కూడా వస్తుందని ప్రిన్సిపాల్ తెలిపారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చిన నజియాను అభినందించారు.

## పేట సిహెచ్‌సిలో నేటి నుండి గైనికాలజిస్ట్ సేవలు

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 30 ప్రభాతవార్త:



అశ్వారావుపేట కమ్యునిటి హెల్త్ సెంటర్‌లో నేటి నుండి గైనికాలజిస్ట్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు కృషితో ఇప్పటికే పలువురు వైద్యులు నియామకం కాగా తాజాగా ఉన్నతాదికారులు గైనికాలజిస్ట్ డాక్టర్ గుమ్మడి స్వర్ణలతను కేటాయించారు. మెచ్చా మాట్లాడుతూ కలెక్టర్ అనుదీప్‌కు, డిసిహెచ్ఎస్ డాక్టర్ రవిబాబు నాయక్‌లకు ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలు దూర ప్రాంతాలకు ప్రయాణం చేయాల్సిన అవసరం లేదని డాక్టర్ అందుబాటులో ఉంటారని అన్నారు.

**నూతన డాక్టర్‌ను సన్మానించిన ఎంపిపి:** స్థానిక వైద్యశాలకు నూతనంగా వచ్చిన గైనికాలజిస్ట్ డాక్టర్ స్వర్ణలతను ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి సత్కరించి జ్ఞాపిక అందజేశారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కార్పొరేట్‌కు ధీటుగా సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. గర్భిణీలు ఇకనుండి దూరప్రాంతాలకు వెళ్ళి ప్రసవం చేపించుకునే అవసరం లేదని మండల ప్రజలకు అందుబాటులో ఉండేలా ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు వైద్యులను నియమింపచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరింట్‌డెంట్ డాక్టర్ జయలక్ష్మి, కృష్ణకాంత్, అరుణ్‌కాంత్, పూర్ణ చందర్‌రావు, మౌనిక, నర్సింగ్ సూపరింట్‌డెంట్ ఉర్మిల, తెరాస నాయకులు సత్యవరపు సంపూర్ణ, నార్లపాటి రాములు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించాలి



వైరా,నవంబర్30,ప్రభాతవార్త: వరి పంట సాగు చేసిన ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వైరా సొసైటీ కార్యాలయం వదనద రైతులు ధర్నా నిర్వహించి సొసైటీ సీఈవో నర్సింహారావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ వైరా మండలంలో 20వేల ఎకరాల విస్తీర్ణంలో వరి పంట సాగు చేయడం జరిగిందని, రెండు, మూడు గ్రామాలకు కలిపి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే ధాన్యం ఆరబెట్టడం వర్షాలు వసేనత కాపాడుకోవడం కాటాలు ఎగుమతి ఆలస్యమైన రైతులు ఐదారు కిలోమీటర్ల దూరంలో గ్రామాల్లో వారాలు తరబడి బస చేయాల్సి వస్తుందని , రైతుల ఇబ్బంది పడే అవకాశం ఉందని,న వరి సాగు అయిన ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సీజన్ కొనుగోలులో మిల్లర్లను కొనుగోలు కేంద్రాల దగ్గరకు రానీయకుండా ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం నియమించిన సిబ్బంది ద్వారానే ధాన్యం కొనుగోలు చేయాలని, ట్రాన్స్‌పోర్ట్ దిగుమతి రైతులకు సంబంధం లేకుండా అధికారులు బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, నాయకులు పైడిపల్లి సాంబశివరావు, గొల్లపూడి ప్రకాశరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, పల్లెబోయిన కృష్ణ, హరి వెంకటేశ్వరరావు, కామినేని రవి, గుమ్మా నర్సింహారావు, సంక్రాంతి నరసయ్య, కిన్నెర మోతి, పాపగంటి రాంబాబు, యనమద్ది రామకృష్ణ, వడ్లమూడి మధు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# షర్మిలమ్మ పాదయాత్ర విజయవంతం కోరుతూ ప్రత్యేక ప్రార్ధనలు



వైరా,నవంబర్30,ప్రభాతవార్త: వైఎస్ఆర్‌టిపి అధినేత్రి వైఎస్.షర్మిలమ్మపై దాడులను, అక్రమ అరెస్టులను ఖండిస్తూ అంతేకాక హైకోర్టు తీర్పు మేరకు త్వరలో జరగనున్న పాదయాత్రలో ఇకపై ఎటువంటి ఆటంకాలు తలెత్తకుండా ప్రజా సమస్యలను తెలుసుకొని పాదయాత్రను విజయవంతం కావాలని కాంక్షిస్తూ నియోజకవర్గ కేంద్రమైన వైరా అయ్యప్పదేవాలయంలో కొలువై ఉన్న షిరిడి సాయిబాబా మందిరంతో పాటు చర్చీ మసీదుల్లో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. వైరా మండల అధ్యక్షులు పివిఎం.ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా మండల అధ్యక్షులు పివిఎం.ప్రసాద్ ఈ కార్యక్రమానికి హాజరైన వైరా నియోజకవర్గ కోఆర్డినేటర్ ధర్మసోత్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని, శాంతియుతంగా తెలంగాణలో ప్రతి పల్లెకు పాదయాత్ర ద్వారా ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు వెళ్ల షర్మిలమ్మపై నిరంకుశంగా దాడులు నిర్వహించడంతో పాటు అక్రమ అరెస్ట్‌పై నిరంకుశంగా దాడులు నిర్వహించడంతో పాటు అక్రమ అరెస్టులు చేయడం ఎంత దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దేవుడు మంచి బుద్ధి కలుగు చేయాలని షర్మిలమ్మ కలుగజేయాలని షర్మిలమ్మకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ఇటువంటి కుటిలమైన పన్నాగాలు కెసిఆర్ పన్నుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన సంఘం కోఆర్డినేటర్ ఓంకార్‌కార్తీక్, ఏన్కూరు మండల అధ్యక్షులు మాధవరెడ్డి, కారేపల్లి మండల అధ్యక్షులు తాళ్ళూరి రాంబాబు, కొణిజర్ల మండల అధ్యక్షులు తప్పెట జకారియా, వైరా మండల ప్రధాన కార్యదర్శి వాకదాని శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శి షేక్ పాషా, నందిగామ మనోహర్, వల్లెపు రాము, షేక్ సైదాబాబు, ఏపూరి నాగేశ్వరరావు, వేల్పుల సాంబశివ, మారుతి సతీష్, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష



వైరా,నవంబర్30,ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిరసన దీక్ష కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ధరణి, రైతు రుణమాఫీ, రైతుభీమా, పోడు భూములు, సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పదవి చేపట్టి 8 సంవత్సరాలు కనిపిస్తుననన నేటికి రైతుల సమస్యలు పరిష్కారం కాలేదని రైతు రుణమాఫి నేటికి అమలు జరగలేదని విమర్శించారు. రైతులు పండించిన వరి ధాన్యం, మిరప, పత్తి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం సైతం రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని, పత్తికి గిట్టుబాటు ధర కల్పించకుండా దళారుల చేతికి అప్పుజెప్పిందని అన్నారు. రైతు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. దీక్షకు ముందు వైరా పట్టణంలో కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రేస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, కోఆర్డినేటర్ నల్లపు దుర్గాప్రసాద్, మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, వైరా నియోజకవర్గ నాయకులు రాందాస్‌నాయక్, బాలాజి నాయక్, వైరా నియోజకవర్గ పరిధిలోని వైరా, కొణిజర్ల, ఏన్కూరు, కారేపల్లి, జూలురుపాడు మండలాల అధ్యక్షులు బొడ్డు కృష్ణయ్య, వెంకటనర్సిరెడ్డి, వడ్డె నారాయణ,స్వర్ణ నరేంద్ర, కారేపల్లి, చంద్రప్రకాష్, వైరా పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, కెజి సిరిపురం ఎంపటిసి మట్టూరి కృష్ణారావు, దాసరి దానియేలు, పమ్మి అశోక్, పాలేటి నర్సింహారావు, యడ్లపల్లి వీరరయ్య, బోళ్ళ గంగారావు, పల్లపు కొండలు, గుగులోతు రాము తదితరులు పాల్గొన్నారు.

## రైతు పోరుబాట తరలిన కామేపల్లి కాంగ్రెస్ శ్రేణులు

కామేపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త: ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నియోజవకర్గ కో ఆర్డినేటర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి సారథ్యంలో బుధవారం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రైతు పోరుబాట నిరసనకు మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు, రైతులు భారీగా తరలివెళ్లారు.పాత లింగాల నుండి కామేపల్లి క్రాస్ రోడ్ మీదుగా నియోజకవర్గ కేంద్రం వరకు భారీ మోటార్ సైకిల్ ర్యాలీతో తరలివెళ్ళారు.పార్టీ జెండాలు, బ్యానర్లు, టోపీలు ధరించి కదం తొక్కుతూ నిరసన కార్యక్రమంకి తరలివెళ్ళారు.భారీ ర్యాలీ,ప్రదర్శనను మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాల పాటి సత్యనారాయణ, జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ ాయక్, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రామ్‌రెడ్డి జగన్నాథరెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య లాంఛనంగా ప్రారంభించారు. కో ఆర్డినేటర్ గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ....రైతాంగ సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు.రైతాంగ సమస్యలను పరిష్కరించేంతవరకు అవిశ్రాంతంగా పోరాడుతామన్నారు. నిద్రావస్థలో ఉన్న పాలక ప్రభుత్వాలను నిరసన గలంతో మేల్కొల్పిన్నట్లు తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వాలు రైతుల సమస్యలను పరిష్కరించి చిత్తశుద్ధిని చాటుకోవాలని అన్నారు. ఈ ర్యాలీ, భూక్యా లాలునాయక్, కొర్రా రాములు, బండి నర్సింహారావు, నల్లమోతు వెంకటనర్సయ్య, సర్పంచ్ కిన్నెర నాగయ్య, చామంతుల విశ్వనాథం, దేవేండ్ల రామకృష్ణ, దొడ్ల వేణు, మాలోత్ ప్రేమ్‌కుమార్, ముక్తి సాంబశివరావు, ఆలోత్ మోహన్, ఆలోతు శివ, మాలోత్ బావుసింగ్, గుజ్జర్లపూడి రాంబాబు, బుచ్చయ్య, వస్త్రం, కవిరాజ్, చల్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.






## గుడి నిర్మాణానికి ప్రిన్సిపాల్ విరాళం



కారేపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త: కారేపల్లిలో నిర్మాణంలో ఉన్న పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి గుడికి ప్రభుత్వ జూనియర కళాశాల ప్రిన్సిపాల్ దంపతులు మీటకోటి సింహాచలం– ధనలక్ష్మీ రూ. 5016లను బుధవారం విరాళంగా అందజేసారు. ఆలయ నిర్వాహణ కమిటి సభ్యులు తుమ్మోజు రామ్మూర్తి, వేములూరి కోటాచారి, అద్దంకి వీరభద్రాచారిలకు నగదును విరాళంగా అందజేసారు. ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ సింహాచలం మాట్లాడుతూ ఆలయ నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలని కమిటి సభ్యులను కోరారు ఆలయ నిర్మాణ పనులకు దాతలు తమ వంతు సహకరించి ఆర్ధిక సహాయం అందించాలని కమిటి సభ్యులు కోరారు.

## లింగంబంజరలో సి.సి. రోడ్డు పనులు ప్రారంభం



కారేపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త: సింగరేణి మండలం విశ్వనాధపల్లి పంచాయతీ లింగంబంజరలో సిసి రోడ్డు పనులను జడ్పిటిసి వాంకుడోతు జగన్ ప్రారంబించారు. జిల్లా పరిషత్ నిధులలో బాగంగా జడ్పిటిసికి కేటాయించిన రూ. 5లక్షల నిదులతో ఈ రోడ్డు పనులు ప్రారంబించారు ఈ సందర్బంగా జడ్పిటిసి మాట్లాడుతూ ప్రబుత్వం అంతర రహదారులలో సిసి ఏర్పాటుకు సంబందించి నిదులను విడుదల చేస్తుందన్నారు. గ్రామీణప్రాంతాల్లో పూర్తిస్థాయిలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టే విధంగా ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు ఈ కార్యక్రమంలో విశ్వనాధపల్లి సర్పంచ్ హలావత్ ఇందిరాజ్యోతి, ఎంపిటిసి వడ్డే అజయ్‌బాబు, ఆత్మ కమిటి మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మాజీ జడ్పిటిసి ఉన్నం వీరేందర్, వార్డు సబ్యులు నాగయ్య, గ్రామస్తులు ఎస్‌కె సైదులు, వి పుల్లారావు, ఇమ్మడి నర్సయ్య, అంజయ్య, సూరపురెడ్డి రవీందర్‌రెడ్డి, తాతా వెంకటేశ్వర్లు, వల్లబనేని గురవయ్య, రేగళ్ల మంగయ్య, శివరాత్రి అచ్చయ్య పాల్గొన్నారు.

## కేసులతో పోడు సమస్యను జఠిలం చేయవద్దు

కారేపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త: పోడు సాగుదారులపై అక్రమ కేసులు పెట్టి సమస్యను మరింత జఠిలం చేయవద్దని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామరావు అన్నారు. కారేపల్లిలో బుదవారం విలేకరులతో మాట్లాడుతూ ఎర్రబోడు ప్రాంతంలో ప్లాంటేషన్ పోడు వివాదం సద్దుమణుగుతున్న క్రమంలో పది మందిపై కేసులు పెట్టడం ఉద్రిక్తత పరిసి_తులకు దారితీస్తుందన్నారు ప్లాంటేషన్ ఏర్పాటుకు తీసుకున్న భూమికి ప్రత్యామ్నాయం చూపాలని లేదా నిర్వాసితులకు ప్లాంటేషన్ పై హక్కు కల్పించాలని డిమాండ్ చేసారు. ఎర్రబోడులో జరిగిన గ్రామసభ తీర్మానానికి అనుగుణంగా నిర్వాసితులపై బనాయించిన కేసులను ఎత్తివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీతారాములు, కల్తి రామచంద్రు, పొడుగు పెంటయ్య, ఎర్రయ్య, కురసం శ్రీను, పూనెం బాబు, వీరస్వామి పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు వ్యాధి నిరోధక టీకా వేయించుకోవాలి

తిరుమలగిరి నవంబర్ 30 ప్రభాతవార్త: వ్యాధి నిరోధక టీకాలను ప్రతి ఒక ్కరు వేయించుకోవాలని సిహెచ్‌వో బిచ్చునాయక్ చెప్పారు. బుధవారం మండల ంలోని తాటిపాముల గ్రామంలో సార్వత్రిక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రతి ఒక్కరు బుధ, శని రోజులలో గ్రామాలలో నిర్వహించే వా ్యధి నిరోధక టీకాలను గర్భిణీలు, శిశువులు తప్పకుండా వేయించుకోవాలని

# సత్తుపల్లిలో కాంగ్రెస్ పార్టీ ధర్నా




## స్థంభించిన ట్రాఫిక్

*సత్తుపల్లి,నవంబర్ 30, ప్రభాతవార్త:*

టీపీసీసీ ఉపాధ్యక్షులు మాజీ మంత్రి, నియోజకవర్గ ఇంచార్జి సంబాని చంద్రశేఖర్ పీసీసీ సమన్వయ కర్త యలమంచిలి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో సత్తుపల్లిలో బుధవారం మహా ధర్నా నిర్వహించారు. రైతులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారని, దీనిని వెంటనే రద్దు చేయాలని, రైతులు పండించిన ధరలకు గిట్టుబాటు ధర కల్పించాలని, గిరిజనులు ఎంతో కాలం నుంచి పోడు భూములలో సాగు చేసుకుంటున్నారని, అట్టి వారికి పట్టాహక్కులు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ అధికారింలోకి వస్తే పై సమస్యలన్నీ పరిష్కరించి తీరుతామని సంభాని చంద్రశేఖర్ అన్నారు. రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తూ మోసపూరిత పరిపాలన కొనసాగిస్తున్నాయని కేంద్ర, రాష్ట్ర ప్రభు



త్వాల తీరుపై పీసీసీ సమన్వయ కర్త యలమంచిలి శ్రీనివాస్, రాష్ట్ర యువజన కాంగ్రె స్ కార్యదర్శి రామి శెట్టి మనోహర్‌లు విమర్శించారు. అనంతరం ధర్నా వ ద్ద నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి తహసీల్దార్ శ్రీనివాసరావుకు రైతులు ఎదుర్కొంటున్నటువంటి పలు సమస్యలపై వినతిపత్రం ద్వారా మాజీ మంత్రి సంభాని ఆధ్వర్యంలో పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పెనబల్లి, కల్లూరు, వేంసూరు, తల్లాడ మండల పార్టీ అధ్యక్షులు దాసరి చంద్రశేఖర్‌రెడ్డి, చెలికాని



రాజబాబు,కాపా సుధాకర్, కార్యకర్తలు, మహిళా నాయకులు, అభిమానులు పైన తెలిపిన ఐదు మండలాల నుంచి పాల్గొన్నారు. కాంగ్రెస్ జెండాలు చేపట్టి మాజీ మంత్రి సంబాని చంద్రదఎఆధ్వర్యంలో మండల మరియు పట్టణ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు శివ వేణు, కొర్రాటి సాల్మన్ రాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోర్ల అప్పారావు, మండల కాంగ్రెస్ యువజన అధ్యక్షులు తోట రాజేష్‌ల ఆధ్వర్యంలో నియోజక వర్గ నలుమూలల నుంచి వచ్చినటు వంటి కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులతో ప్రధాన రహదారి కావడంతో ట్రాఫిక్ కి. మీటరు మేర నిలిచిపోయింది.

## ఏఐటీయుసీ టీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా నిమ్మటూరి

*సత్తుపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త:*



యాదగిరి గుట్టలో ఈనెల 26,27,28వ తేదీలలో జరిగిన తెలంగాణ రాష్ట్ర మూడ మహా సభల సందర్భంగా ఏఐటీయూసీ నూతన కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో సత్తుపల్లి నియోజకవర్గ కేంద్రానికి చెందిన నిమ్మటూరి రామకృష్ణ రెండవ సారి తెలంగాణ రాష్ట్ర ఏఐటీయూసి కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికవడం జరిగింది. రెండవ సారి అవకాశం కల్పించినందుకు ఖమ్మం జిల్లా కమిటికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని రామకృష్ణపేర్కొన్నారు.

## సీసీ రోడ్డుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



*సత్తుపల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త:*

సత్తుపల్లి పట్టణంలోగల రెండవ వార్డులో ఆమని వెంచర్ నందు రూ. 10 లక్షల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య బుధవారం భూమి పూజ చేశారు. సత్తుపల్లి మున్సిపాలిటీలోని అన్ని వీధులలో బీటీ రోడ్లు, సీసీ రోడ్ల నిర్మాణాలు చేప ట్టడం జరిగిందని, రాష్ట్రంలోని సత్తుపల్లి మున్సిపాలిటీని ఓ రోల్ మోడల్‌గా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ప్రజల అవసరాలను తీర్చుతూ అభివృద్ధి పనులు చేస్తున్న ఈ ప్రభుత్వాన్ని ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, కమిషర్ కె. సుజాత, డీసీసీబి డైరెక్టర్, సొసైటీ అధ్యక్షులు చల్లగండ్ల కృష్ణయ్య, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్,వీరపనేని రాధిక బాబి, ప్రవీణ్ కుమార్, షేక్. చాంద్‌పాషా, అనీల్, రఘు, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, టీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు వల్లభనేని పవణ్, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కార్యకర్తల బైక్ ర్యాలీ



*తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 30*

సత్తుపల్లి నియోజకవర్గ స్థాయిలో బుధవారం జరిగిన రైతు పోరుబాటలో భాగంగా తల్లాడ నుండి సత్తుపల్లి వరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులైన కాపా సుధాకర్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. మాజీ మంత్రి,టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ అధ్యక్షతన సత్తుపల్లి కాంగ్రెస్ ఆపీసు నుండి ఎంఆర్ఓ ఆఫీసు వరకు ర్యాలీగా వెళ్లి రైతు సమస్యలపై రైతులు పడుతున్న ఇబ్బందులు గురించి ఎంఆర్వోకు వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్‌అధ్యక్షులు రఘుపతిరెడ్డి, నియోజకవర్గ యూత కాంగ్రెస్ అధ్యక్షులు మాలోతు హుస్సేన్‌నాయక్, మండల యువత నాయకులు కిరణ్‌కుమార్, ఎస్టీ సెల్ అద్యక్షులు అంజయ్య, ఎస్సీ సెల అధ్యక్షులు వెంకటేశ్వర్లు, బిసిసెల అధ్యక్షులు గూగుల రాఘవ, రోశయ్య, కటికి నరసింహారావు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న ఏసుదాసు

*తల్లాడ, ప్రభాతవార్త,*



గృహ నిర్మాణ సంస్తలో మూడున్నర దశాబ్దాల పాటు వివిద హోదాల్లో పనిచేసి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న వేముల ఏసుదాసు మరణించి ఏడాదైనా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని పలువురు కొనియాడారు. బుధవారం లాలాపురంలో ప్రధమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపిడివో బి రవీంద్రారెడ్డి, గృహ నిర్మాణ ఉదో ్యగుల సంఘ జిల్లా అధ్యక్షులు బి వెంకటరామిరెడ్డి, జి వెంకయ్య, ఎస్ శ్రీనివాసరెడ్డి, కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, ఎపివో కోటయ్య ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ నిర్మాణసంస్తలో పనిచేసి ఎందరో పేదలకు ఇళ్లు నిరి ్మంచటంతోపాటు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి అటు ప్రభుత్వాలకు ఇటు లబ్దిదారులకు సమన్వయంగా ఉంటూ పేరు తెచ్చుకున్నారని ఆయన మరణించి ఏడాది కావస్తున్నా ఇంకా కళ్లముందే ఉన్నట్లు కనిపిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఓబుల సీతారామరెడ్డి, జోన్నలగడ్డ కిరణ్, ఎండి బహుదూర్, మర్సకట్ల బాబూరావు, పంచాయతీ కార్యదర్శులు ఉషారాణి, వేణు, రాజు, ఏపూరి రామారావు,శీలం ముత్తారెడ్డి, బొగ్గుల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## యజ్ఞనారాయణపురంలో వరి పంట కోత ప్రయోగం



*కల్లూరు, నవంబర్ 30, ప్రభాతవార్త*

మండల పరిధిలోని యజ్ఞనారాయణపురం గ్రామంలో బుధవారం వరి పంట కోత ప్రయోగం నిర్వహించారు. కార్యకమ్రంలో హైదరాబాద్ ఉప గణాంక అధికారి ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ పంట కోత ప్రయోగం వలన ఆ గ్రామం దిగుబడిని అంచనా వేయడం జరుగుతుందన్నారు. దీంతో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉత్పత్తి, ఉత్పాదకతను తెలుసుకోవచ్చని, పంట ముందస్తు దిగుబడిని అంచనా వేయడానికి పంట కోత ప్రయోగం ఉపయోగపడుతుందన్నారు. గత ఏడాదికి ఈ ఏడాదికి పంట దిగుబడిలో వ్యత్యాసాలను తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపగణాంక అధికారి కె. వెంకటేశ్వర్లు, కల్లూరు డివిజన్ డిప్యూటి గణాంక అధికారి వై.డి. శ్రీకాంత్, మండల తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, మండల సహాయ గణాంక అధికారి బి. కవిత, సిబ్బంది పాల్గొన్నారు.

## తాళ్ళూరు వెంకటాపురంలో పౌర హక్కులపై అవగాహన



*కల్లూరు, నవంబర్ 30, ప్రభాతవార్త*

మండల పరిధిలోని తాళ్ళూరు, వెంకటాపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి, హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సభలో తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎస్సై కొండలరావులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన కల్పిస్తూ పౌర హక్కులకు భంగం కల్పిస్తే సమాచారాన్ని అందించాలని తెలిపారు. సమాజంలో పలు సామాజికవర్గాల వారు స్వేచ్ఛగా జీవించడానికి రాజ్యాంగం హక్కులు కల్పించిందని, ఈ సమాజంలో ఎస్సీ, ఎస్టీ వారు ఎలాంటి ఇబ్బందులు పడినా సమాచారాన్ని అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు, ఎస్సీ హాస్టల్ వెల్ఫేర్ వార్డెన్, ఆర్ఐ, పంచాయితీ సెక్రటరి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## దాతలు ఆదుకోండీ..!

*కల్లూరు, నవంబర్ 30, ప్రభాతవార్త*



ఎన్ఎస్‌సి కల్లూరు ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న ఐదు సంవత్సరాల శివకుమార్‌కు శనివారం తిరువూరు క్రాస్ రోడ్‌లో లారీ యాక్సిడెంట్ జరగ్గా, కాలు నుజ్జునుజ్జయింది. డాక్టర్లు కాలు కూడా తీసేయవచ్చని అన డంతో ఇప్పటి వరకు 58 మంది దాతలు స్పందించి రూ. 35,700/-లు ఆర్థిక సహాయం అందజే శారు. ఇప్పటివరకు కల్లూరు మండల ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగులు, మిత్రులు, మానవతా దృక్పదంతో మంచిగా స్పందించి విరాళాలు అందజేశారు. ఇంకా ఎవరైనా దాతలు అవకాశం ఉంటే రూ. 100/-ల నుండి మీకు తోచిన విధంగా ఆర్థిక సహాయం చేయాలని బాలుడి తల్లిదండ్రులు కోరుతున్నారు. సహాయం చేయాలనుకున్న దాతలు 9491151550 (కె. శ్రీలక్ష్మి) నెంబర్‌కు ఫోన్‌పే లేదా గూగుల్‌పే చేయాలని వారు వేడుకుంటున్నారు.

## మండలంలో సీలింగ్ భూముల సర్వే

*కల్లూరు, నవంబర్ 30, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని లక్ష్మీపురం, కల్లూరు, లోకవరం తదితర గ్రామాల్లో సీలింగ్ భూములు బుధవారం సర్వే చేశారు. లక్ష్మీపురం, కల్లూరు, లోకవరం గ్రామాల్లో గత కొద్ది సంవత్సరాలుగా సీలింగ్ భూములను రైతులు సాగు చేసుకుంటున్నారు. ఆయా గ్రామాలలో 1406 ఎకరాలలో 600 వందల మంది రైతులకు కలెక్టర్ ఆదేశాలతో నిబంధన మేరకు పట్టాలిచ్చేందుకు సర్వే నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ తెలిపారు. సర్వే వెంకటరావు, లూర్దు, సర్వేయర్లు, ఆర్ఐలు, అన్వర్, స్టాలిన్ పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు



**కామేపల్లి, ప్రభాతవార్త:**

తెలంగాణ సర్కార్ అన్నదాతలకు అండగా ఉందని కామేపల్లి సొసైటీ చైర్మన్ తీర్దాల చిదంబరరావు, వైస్ చైర్మన్ కాట్రాల రోశయ్య, ఎంపీడీవో పీవీఎస్ఎన్‌గుప్తా, ఏవో బి. తారాదేవి అన్నారు. రైతుల సౌకర్యార్థం మండల కేంద్రంలో కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం వారు ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వాటిని వినియోగించుకోవాలని కోరారు. బయట మార్కెట్‌లో అతి తక్కువ ధరలకు అమ్మి నష్టపోవద్దని అన్నారు. ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళారీల భారీన పడి నష్టపోవద్దన్నారు. రైతుల అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. బంగారు తెలంగాణలో రైతే రాజు అన్నారు. వరి ధాన్యానికి కనీస మద్దతు ధర గ్రేడ్ ఏ రకానికి రూ.2,060లు, సాధారణ రకానికి రూ.2,040లని తెలిపారు. రైతులు నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని అన్నారు. ఇటీవల ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయిలో రైతు నేస్తాం పురస్కారాలను మాజీ భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు చేతుల మీదుగా పొందిన ఏవో బి.తారాదేవి, ప్రముఖ సామాజికవేత్త, సీనియర్ జర్నలిస్ట్ చిలుముల రమేష్‌ను వారు శాలువా కప్పి సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు పి.వేదిత, బి.మహేష్, సీఈవో గాదె నాగయ్య, సొసైటీ కార్యాలయానికి చెందిన సిబ్బంది గాదె కృష్ణ, యన్నమాల శ్యామ్, లక్ష్మయ్య, రైతులు ముత్తిబోయిన రామ్మూర్తి, దీవెల రంగయ్య, నాగయ్య, తాడేపల్లి నర్సింహారావు, వెంకటనారాయణ, వసంతరావు, రాంబాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా ప్రాంగణాలలో మెరుగైన సదుపాయాలను కల్పించాలి

### అభ్యర్థులు ఈవెంట్స్‌లో క్వాలిపై అయ్యేందుకు తోడ్పాటునందించాలి....

**కామేపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త:**

క్రీడా ప్రాంగణాలలో మెరుగైన సదుపాయాలను క్రీడాకారులు, అభ్యర్థులు, విద్యార్థుల సౌకర్యార్థం తక్షణమే ఏర్పాటు చేయాలని ప్రభుత్వం, అధికార యంత్రాంగం, పంచాయితీ పాలకవర్గాలను కామేపల్లి మండలం మద్దులపల్లి నివాసి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీను యాదవ్ డిమాండ్ చేశారు. కామేపల్లి మండల పరిధిలోని పలు గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలను బుధవారం



సందర్శించారు. ప్రాంగణాల్లో ఉన్న సదుపాయాలను పరిశీలించి ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడాకారులు ఎదుర్కొంటున్న సౌకర్యాల లేమి పట్ల అభ్యంతరంను వ్యక్తం చేశారు. కేవలం ప్రాంగణాలు బోర్డులకే పరిమితం కావద్దన్నారు. ప్రాంగణాలు పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయన్నారు. పోలీస్ కానిస్టేబుళ్లు, ఎస్సై పోస్టులకు సంసిద్దులవుతున్న అభ్యర్థులకు సరైన సదుపాయాలు క్రీడా ప్రాంగణాల్లో లేవన్నారు. దీంతో గ్రామీణ క్రీడాకారులు ఖమ్మం లాంటి నగర ప్రాంతానికి వెళ్ళి ఆర్ధికంగా నష్టపోవాల్సిన పరిస్ధితి ఏర్పడిందన్నారు. అందుబాటులో ఉన్న ప్రాంగణాలను మరింతగా అభివృద్ధి పరచి సౌకర్యాలు మెరుగుపర్చి ఉద్యోగాల కొరకు తర్ఫీదు పొందుతున్న అభ్యర్థులకు చేయూతను అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. నిరుద్యోగులకు ప్రభుత్వం నిరుద్యోగ భృతిని చెల్లించాలని, క్రీడల అభివృద్ధికి సౌకర్యాల కల్పనకు పెద్దపీట వేయాలన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏ కాలంలో రైతు రుణమాఫీ

**ఆలేరు టౌన్, ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏ కాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని టీపీసీసీ డెలిగేట్ మెంబర్, కాంగ్రెస్ నియోజకవర్గం ఇంచార్జి బీర్ల అయిలయ్య, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి లు అన్నారు. బుధవారం న స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం స్థాయి అధ్యర్యంలో రాష్ట్ర ప్రబుత్వం రైతులకు చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్బంగా విలేకర్ల సమావేశం లో మాట్లాడుతూ. రాష్ట్ర ప్రబుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ప్రబుత్వాన్ని డిమాండ్ చేశాడు. అలాగే రాష్ట్రంలో పోడు భూముల సమస్యను పరిష్కరించాలని అలాగే ఇప్పుడు రాష్ట్రంలో రైతులకు రైతుబందు పథకం ఇస్తున్నాం దానితో రైతులు చాలా సంతోశంగా ఉన్నారని అంటున్నారు కేసీఆర్ కానీ రైతుబంధు పథకం వందలు, వేల, ఏకరాలున్న తెరాస నాయకులకె రైతుబందు పథకం చాలా



విధాలుగా సాయపడుతుందని అంతేకానీ నిజంగా వ్యవసాయం చేసుకునే 4,5,ఎకరాలు ఉన్న చిన్నా చితకా రైతులకు ఎలాంటి ఉపయోగం లేదని ధరణి పోర్టల్ పెట్టి చాలా మందిని ఇబ్బందుల పాలు చేస్తుంది అని . అర్హులందరికీ ఇల్లు కట్టుకోవడానికి 5లక్షల రూపాయలు ఏకకాలంలో తమ అకౌంట్లో వేస్తుందని అన్నాడు. గతంలో వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఏకకాలంలో ఋణమాపి చేసి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే రైతులకు ఉచిత కరెంటుపై సంతకం చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో , రాష్ట్ర నాయకురాలు బండ్రు శోభారాణి, టీపీసీసీ మెంబర్ ఆడెం సంజీవ రెడ్డి, యాదాద్రి మహిళా జిల్లా అధ్యక్షులు నీలం పద్మ, పట్టణ అధ్యక్ష లు ఎం ఏ ఏజాజ్, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు రాజు, సింగల్ విండో డైరెక్టర్ సాగర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లెల శ్రీకాంత్, కర్రే అజయ్, వాళ్లపు ఉప్పలయ్య, అంగడి ఆంజనేయులు, బండ్రు జహంగీర్, సంపత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# నిరుద్యోగి భృతి ఇవ్వండి



**నేలకొండపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు, నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలని నేలకొండపల్లి మండల బిజెపి యువమోర్చా అధ్యక్షుడు మర్రి శివ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ మేరకు బుధవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ దార ప్రసాదుకు ఆయన వినతిపత్రం అందచేసారు. మర్రి శివ మాట్లాడుతూ తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇంటికో ఉద్యోగం ఇస్తానని హమీ ఇచ్చిన ప్రభుత్వ పాలకులు ఆహమీలను విస్మరించారని ఆయన ధ్వజమెత్తారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, పలువురు బిజెపి యువమోర్చా నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు

**నేలకొండపల్లి, నవంబర్ 30 ప్రభాతవార్త:**

కొత్తకొత్తూరు గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలైనాయి. కారు మోటార్ సైకిల్ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. వీరిలో ఒకరి పరిస్థితి తీవ్ర విషమంగా ఉంది. గాయపడిన ఇరువురిని 108 అంబులెన్స్ వాహనంలో ఖమ్మం ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించారు. గాయపడిన వారి వివరాలు తెలియాల్సి ఉంది.

# వ్యవసాయ సామాగ్రి పంపిణీ




**తిరుమలాయపాలెం,నవంబర్ 30, ప్రభాతవార్త :**

రైతులు, కూలీలు సామాజిక, ఆర్ధిక అభివృద్ధికై కాసా జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వ్యవసాయ సామాగ్రి పరికరాలను పంపిణీ చేయడం జరుగుతుందని ఆ సంస్ద తెలంగాన కో ఆర్డినేటర్ నాయిని ప్రేమ్‌కుమార్ అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని మాదిరిపురం గ్రామంలో బుధవారం 8గ్రామాలకు చెందిన 575మందికి రైతు శ్రామికులకు 6రకాల వ్యవసాయ సామాగ్రి పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... వ్యవసాయ పనులకు ఈ సామాగ్రిని ఉపయోగించుకొని జీవనోపాధి పొంది అభివృద్దిలో సుస్దిరతను పొందాలన్నారు. ముఖ్య అతిథి ఎంపీడీవో జయరాం మాట్లాడుతూ.... రైతులకు కూలీలకు లబ్దిపొందే విధంగా ఆలోచన చేసి పనిముట్లు అందించిన కాసా సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ పోలేపొంగు మల్సూర్, సర్పంచులు బోడపట్ల సునీత, పోలేపొంగు సంజీవయ్య, కార్యదర్శి యాకయ్య, నర్సయ్య, అనిత, సరిత, కోంఢ్రు రమేష్, వాలంటర్స్ నీలమ్మ, మానస, రజినీకాంత్, భద్రు, ధనమ్మ, మల్లమ్మ పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**తుంగతుర్తి, ప్రభాతవార్త:**

టిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించి పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని గానుగు బండ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 2023లో జరిగే సాధారణ ఎన్నికల్లో డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ని మూడోసారి అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది అని అన్నారు. ముఖ్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలైన దళిత బంధు. రైతుబంధు. రైతు బీమా. ఆసరా పెన్షన్లు తదితర పథకాలతో పాటు రైతుకు 24 గంటల కరెంటు. రైతు పండించిన పంటలను ఐకెపి కేంద్రాలు కేంద్రాల మద్దతు ధర రాష్ట్ర ప్రభుత్వం కల్పించి కొనుగోలు చేస్తుందన్నారు.

# వ్యర్థాల సేకరణ ప్రక్రియపై నివేదికలు అందజేయాలి

**-ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పందుల ఏరివేత కార్యక్రమాన్ని చేపట్టాలి**

**-ఆరు బయట చెత్త వేస్తే జరిమానా విధించాలి**

**-ప్రగతి మైదానంలో జరుగుతున్న పనులను వేగవంతం చేయాలి**

**-జిల్లా కలెక్టర్ అనుదీప్**



కొత్తగూడెం, ప్రభాతవార్త :
మున్సిపాలిటీలలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పందుల ఏరివేత కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ మున్సిపల్ కమిషనర్లును ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో మున్సిపల్ చైర్మన్‌లు, మున్సిపల్ ప్రత్యేక అదికారులు, మున్సిపల్ కమిషనర్లు, డీఈలు, శానిటరీ ఇన్స్‌పెక్టర్‌లతో పట్టణ ప్రగతి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. మున్సిపాలిటీలలో పారిశుద్ధ్యం, పచ్చదనం కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఇంటింటి నుండి వ్యర్థాల సేకరణ ప్రక్రియ నివేదికలను పరిశీలించిన కలెక్టర్ నూరు శాతం జరగడం లేదని అసంతృప్తి వ్యక్తం ఏశారు. మున్సిపల్ కమీషనర్‌లు ప్రతి రోజు డిఆర్‌సీసీలను తనిఖీ చేసి వ్యర్థాల సేకరణ ప్రక్రియపై నివేదికలు అందజేయాలని అన్నారు. యంత్రాలు, స్వచ్ఛవాహనాలు, సిబ్బందిని సమకూర్చినా ఎందుకు వ్యర్థాల సేకరణ ఆశించిన విధంగా జరగడం లేదని ప్రశ్నించారు. వ్యర్థాల సేకరణ తక్కువ జ ర ు గ ు త ు న్న వార్డులలో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. తడి, పొడి వ్యర్థాల సేకరణ పక్కాగా జరగాలని, ఆరు బయట చెత్త వేస్తే జరిమానా విధించాలని అన్నారు. వార్డుల వారిగా సమీక్షలు నిర్వహించాలని అన్నారు. వ్యర్థాల సేకరణలో పక్కా ప్రణాళిక ఉండాలని, ప్రగతి మైదానంలో జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని అన్నారు. ప్రతి వార్డులో తెలంగాణకు క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయాలని, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో ఇండోర్ షటిల్ కోర్టు ఏర్పాటు ప్రక్రియ ఎందుకు జాప్యం జరుగుతున్నదని ప్రశ్నించారు. శ్రీనివాసనగర్ ప్రాంతంలోపేరుకుపోయిన వ్యర్థాలు తొలగింపుకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికులను ఏర్పాటు చేసి పరిశుభ్రం చేపించి పార్కు ఏర్పాటు చేయాలని పాల్వంచ మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. వైకుంఠ దామాల్లో నీటి సౌకర్యంక కల్పించాలని, వైకుంఠ దామాలను పచ్చని చెట్లతో అందంగా తయారుచేయాలని, సంరక్షణకు వాచర్లును నియమించాలని తెలిపారు. అంతిమ కార్యక్రమాలు నిర్వహణ రిజిష్టర్ నిర్వహించాలని, సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు నత్తనడకన జరుగుతున్నాయని కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న సంవత్సరంలో మొక్కలు నాటేందుకు నర్సరీలలో మొక్కలు నాటే పనులు ప్రారంభించాలని తెలిపారు. రహదారుల ప్రక్కన వ్యర్థాలు లేకుండా పరిశుభ్రం చేయాలని సూచించారు. మున్సిపాలిటీలలో పందుల సంచార నియంత్రణ చర్యలు చేపట్టాలని తెలిపారు. 10 రోజుల్లో మొత్తం ప్రక్రియ పూర్తి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ డి.వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్‌లు నవీన్‌కుమార్, అంకుష్‌వలి, శ్రీకాంత్, మాధవి, ప్రజారోగ్యశాఖ ఈఈ రంజిత్, డీఈ శ్రీనివాస్, డీఈలు, ప్రత్యేక అధికారులు, శానిటరీ ఇన్స్‌పెక్టర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## చిత్రలేఖనంలో న్యూవిజన్‌కు పతకాల పంట

విద్యా విభాగం ఖమ్మం, నవంబర్ 30 ప్రభాతవార్త:
ప్రపంచ బాలల దినత్సవం సందర్భంగా ఈ నెల 20న ఎస్ఆర్‌కెవి ఆధ్వర్యంలో నగర స్థాయిలో పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో నగరంలోని న్యూవిజన్ పాఠశాల చిన్నారులు కకుంచలతో రంగులద్ది ప్రథమ, ద్వితీయ, రెండు ప్రోత్సహక బహుమతులు గెలుచుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీ అబాద్ అలీ తెలిపారు. జూనియర్స్ విభాగం నుండి కె.యస్. లక్ష్మి సాయి ప్రణీత (6వ తరగతి) ప్రథమ బహుమతిని, సీనియర్స్ విభాగం నుండి జి. వర్షిత (8వ తరగతి) ద్వితీయ బహుమతిని, యం.బేవిక రాజ్ (9వ తరగతి), జి. నెహరి (6వ తరగతి) ప్రత్యేక రజత పతకాన్ని, కెయస్ శ్రీలక్ష్మి సాయి ప్రణీత ఆల్ కేటగిరీ బెస్ట్ డ్రాయింగ్ ప్రోత్సహక బహుమతిని అందుకున్నారని, మొత్తం ఐదు బహుమతులు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగ చిన్నారులను న్యూవిజన్ విద్యా సంస్థల అకాడమిక్ డైరెక్టర్స్ సిహెచ్ కార్తీక్, ప్రిన్సిపాల్ అబాద్ అలీ, చిత్రలేఖన ఉపాధ్యాయుడు డి. సతీష్, ఇతర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో సర్వజ్ఞ విద్యార్థి

విద్యావిభాగం ఖమ్మం, నవంబర్ 30 ప్రభాతవార్త:
ఖమ్మం నగరంలోని విడివోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో 6వ తరగతి చదువుతునన ఇస్సంపల్లి సాయి గణేష్ భార్గవ తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ పతకాన్ని సాధించాడు. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆ సంస్థ నిర్వాహకులు అతనికి ఈ మేరకు ధృవ పత్రాన్ని అందజేసి పతకంతో సత్కరించారు. కీబోర్డ్‌పై అతి తక్కువ సమయంలో 15 పాటలకు నేపథ్య సంగీతం అందించి తనలోని ప్రతిభను చాటుకున్నాడు. ఈ క్రమంలో భార్గవ్‌కు ఆ పుస్తకంలో చోటు లభించింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఆర్‌వి నాగేంద్రకుమార్ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థి ఇస్సంపల్లి సాయి గణేష్ భార్గవను అభినందించారు. తమ స్కూల్ విద్యార్థులను చదువుతో పాటు అన్ని రకాల అంశాలలో ప్రోత్సహించి ముందుంచడానికి వినూత్న ప్రణాళికలలో ముందుకెళ్తున్నామని తెలిపారు. విద్యార్థులలో నిబిడీకృతమై ఉన్న ప్రతిభను




వెలికితీసి తీర్చిదిద్దేందుకు తమ విద్యా సంస్థలో విద్యార్థులకు విద్యతో పాటు సంగీతం, సాహిత్యం, నృత్యం, పెయింటింగ్ వంటి కళల్లో ప్రత్యక శిక్షణను క్రమం తప్పకుండా అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పతక గ్రహీత భార్గవను ఆయనతో పాటు డైరెక్టర్ నీలిమ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిలు, తోటి విద్యార్థులు అభినందించారు.

# స్కేటింగ్ పోటీలకు ఎంపికైన యస్‌బిఐటి విద్యార్థి

విద్యావిభాగం ఖమ్మం,నవంబర్ 30 ప్రభాతవార్త:
0స్థానిక యస్‌బిఐటి ఇంజనీరింగ్ కళాశాల ఇసిఇ విభాగానికి చెందిన విద్యార్థి గాడి విష్ణువర్ధన్ స్కేటింగ్‌లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అభినందించారు. విష్ణు 8 సంవత్సరాలుగా స్కేటింగ్‌లో జిల్లా స్థాయిలో రెండు బంగారు పతకాలు, రాష్ట్రస్థాయిలో ఒక బంగారు, ఒక వెండి పతకాలను సాధించి తన ప్రతిభను కనపరిచాడు. హైదరాబాద్‌లో అక్టోబర్ 28 నుంచి నవంబర్ 5 వరకు జరిగిన స్కేటింగ్



పోటీలలో 17 సంవత్సరాలు పైబడిన విభాగం నుంచి తెలంగాణ రీజియన్ తరుపున ప్రతిభను కనబర్చి బెంగుళూరులో డిసెంబర్ 9 నుంచి 22 వరకు జరిగే జాతీయ స్థాయి పోటీలకు ముగ్గురిలో యస్‌బిఐటి విద్యార్థి ఎంపికయ్యాడు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి.ధాత్రి, ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాసరావు, ఎకడమిక్ డైరెక్టర్స్ డాక్టర్ ఎవివి శివప్రసాద్, డాక్టర్ జి. సుభాష్ చందర్, జి. ప్రవీణ్‌కుమార్, ఇసిఇ విభాగ అధిపతి డాక్టర్ కె.అమిత్‌బిందాజ్, డాక్టర్ ఎ.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు
కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
సత్తుపల్లి రూరల్,
కూసుమంచి, కొణిజర్ల, ఏన్కూర్,
వేంసూరు, ఇల్లందు రూరల్
సంప్రదించాల్సిన చిరునామా
బ్రాంచి మేనేజర్
సెల్ : 8008003364
బ్యూరో చీఫ్
సెల్ : 9059102555